శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

## దేశ రాజకీయాలలో జగనన్న ఒక సంచలనం



**రాపూరు, జనవరి05ప్రభాతవార్త** దేశ రాజకీయాలలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అంటేనే ఒక సంచలనమని కర్నూలు ఎమ్మెల్యే హాఫీజ్ ఖాన్ అన్నారు. శుక్రవారం రాపూరులో నిర్వహించిన సామాజిక సాధికారిక యాత్ర బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ దేశ రాజకీయాలలో 75 సంవత్సరాలలో రాని మార్పును నాలుగన్నర ఎళ్లలో ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి తీసుకువచ్చారన్నారు. రాష్టంలో ప్రతి ఒక్కరి పిల్లలు చదువుకునేందుకు రూ.15 వేలు ఇవ్వడంతో పాటు పాఠశాలల్లో వారికి కావలసిన వసతి, సౌకర్యాలు, విద్యా సామాగ్రిని అందించడంతో పాటు ప్రభుత్వ పాఠశాలల్లో కార్పోరేట్ స్థాయి విద్యను అందిస్తున్నారన్నారు. 14 ఎళ్ళపాటు ముఖ్యమంత్రిగా పనిచేసిన చంద్రబాబు రాష్ట ప్రజలకు ఎమి చేసాడో ఆయనకే తెలియాలన్నారు. దీంతో పాటు పేదల వైద్యానికి అండగా నిలుస్తూ అనారోగ్యానికి గురైతే రూ.25 లక్షల వరకు సాయం అందిస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరికి అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు సంబందించిన మొత్తాని నేరుగా వారి ఖాతాలలో జమ చేయడం ద్వారా ఇప్పటి వరకు 2.46 లక్షల రూపాయిలను ప్రజలకు అందించి ప్రతి ఒక్కరిగా అండగా నిలబడ్డారన్నారు. సినిమా నటుడు ఎలక్ట్రానిక్ మీడియా అడ్వయిజర్ అలీ మాట్లాడుతూ కులం చూడం, ప్రాంతం చైడం, మతం చూడం, ప్రేమనే చూస్తామంటూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి, తన తండ్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి కంటే నాలుగు అడుగులు ముందుకు వేసి ప్రజలకు సంక్షేమ పథకాలను వెల్లువలా అందిస్తున్నారన్నారు. ఇంతలా పేదల బతుకులలో వెలుగులు నింపుతున్న ఆయనను తిరిగి ముఖ్యమంత్రి చేసుకోవాల్సిన అవసరం వుందని తెలిపారు. దళితుల కోసం నాలుగన్నరేళ్లలలో రూ. 10 వేల కోట్లు రూపాయిలు ఖర్చు పెట్టిన ముఖ్యమంత్రి భారత దేశ వ్యాప్తంగా ఒక్క వైయస్ జగన్‌మోహన్ రెడ్డి మాత్రమే నని తిరుపతి యంపీ డాక్టర్ మద్దెల గురుమూర్తి అన్నారు. రాష్టంలో ఎస్సీలకు అమలుఅవుతున్న అన్ని పథకాల ద్వారా ఆయన తన పదవీ కాలంలో రూ.86 వేల కోట్లు ఎస్సీలకు అందించినట్లు తెలిపారు. గతంలో ముఖ్యమంత్రిగా వున్న చంద్రబాబు నాయుడు ఎస్సీలను అవహేళన చేస్తే మన మనస్సు వున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఎస్సీలను గుండెలలో పెట్టుకోని వారికి పెద్ద ఎత్తున రాజకీయ భవిష్యత్తు అందించినట్లు ఉమ్మడి నెల్లూరు జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్ తెలిపారు. రాష్టంలో బడుగు బలహీన వర్గాల వారి అభ్యున్నతి కోసం ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్ రెడ్డి అనేక విధాలుగా కృషి చేస్తున్నట్లు తిరుపతి జిల్ల వైసిపి ఆధ్యక్షుడు, రాష్ట కమ్యూనిటీ డెవలప్‌మెంటు బోర్డు ఛైర్మన్, వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రాంకుమార్ రెడ్డి అన్నారు. రాష్టాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి వచ్చే ఎన్నికలలో తిరిగి ముఖ్యమంత్రిగా గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు. అలాగే వెంకటగిరి నియోజకవర్గం ఎమ్మెల్యేగా తనకు ఓట్లు వేసి గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట బిసి నాయకుడు మేరుగ నాగార్జున యాదవ్, నెల్లూరు మేయర్ పోట్లూరు స్రవంతి జయవర్ధన్, జిల్లా గ్రంధాలయ ఛైర్మన్ దోంతు శారద, డక్కిలి, బాలయపల్లి, సైదాపురం, వెంకటగిరి, కలువాయి, రాపూరుకు చెందిన పలువురు ప్రజా ప్రతినిధులు రాపూరు మండల వైసిపి నాయకులు పాపకన్ను మధుసూధన్ రెడ్డి, మండల కన్వీనర్ పాపకన్ను దయాకర్ రెడ్డి, జెసిఎస్ కన్వీనర్ దందోలు నారాయణ రెడ్డి, బత్తిన పట్టాభి రామి రెడ్డి, సర్పంచ్ భూపతి జయమ్మ, పెద్ద ఎత్తున స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులు, సర్పంచ్‌లు, యంపీటీసిలు, యంపీపీలు, మండల పార్టీ ఆధ్యక్షులు, ప్రజలు పాల్గోన్నారు.

## క్రీడల్లో అత్యుత్తమంగా రాణించాలి



**ఆత్మకూరు ,జనవరి5,ప్రభాతవార్త :** ఆత్మకూరు ఎంపిడిఓ కార్యాలయంలో శుక్రవారం జరిగిన వైఎస్ఆర్ పెన్షన్ కానుక పెంపు ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి ఆడుదాం ఆంధ్రా క్రీడాంశాల్లో మండల స్థాయికి చేరుకున్న పలు జట్లకు అధికారులు, ప్రజా ప్రతినిధులు, నాయకులతో కలసి కిట్లు అందజేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పాఠశాల, కళాశాలలకే పరిమితమైన క్రీడా పోటీలను ముఖ్యమంత్రి జగనన్న గ్రామీణస్థాయిలో ప్రోత్సహించే లక్ష్యంతో ఆడుదాం ఆంధ్రా క్రీడాపోటీలను ఏర్పాటు చేశారని ప్రతి ఒక్కరూ క్రీడల్లో పాల్గొనాలని వారికి ప్రోత్సాహక నగదు బహుమతులను అందిస్తారన్నారు.

**భూ హక్కు పత్రాలు పంపిణీ** జగనన్న శాశ్వత భూ హక్కు, భూరక్ష పథకం కింద రీసర్వే పూర్తి చేసుకున్న ఆత్మకూరు మండలం నువ్వురుపాడు గ్రామంలోని పలువురు లబ్ధిదారులకు ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి భూ హక్కు పత్రాలను శుక్రవారం అందజేశారు.100 ఏళ్ళ అనంతరం జరుగుతున్న రీసర్వే ప్రక్రియ ద్వారా రెవెన్యూ సమస్యలు తగ్గుముఖం పడుతాయనే ఉన్నత లక్ష్యంతో జగనన్న ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని ప్రతి ఒక్కరూ దీన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

**దుప్పట్లు పంపిణీ** ఆత్మకూరులో జరిగిన వైఎస్ఆర్ పెన్షన్ పెంపు ఉత్సవాల్లో వైసిపి నాయకులు తమ సొంత నిధులతో అందజేసిన దుప్పట్లను ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి పలువురు వృద్ధులకు అందజేశారు. నాయకులు మాట్లాడుతూ ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి జన్మదినోత్సవం సందర్భంగా ముందస్తుగా దుప్పట్లు పంపిణీ చేశారన్నారు.

**ఎపిటిఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ** ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ నూతన సంవత్సర కాలెండర్‌ను , డైరీలను ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి ఆవిష్కరించారు. ఆ యూనియన్ నాయకుల సమక్షంలో ఈ కాలెండర్, డైరీలను ఆవిష్కరించి వారికి శుభాకాంక్షలు తెలిపారు.

## పింఛన్ల పంపిణీలో మన రాష్టానిదే అగ్రస్ధానం



**ముత్తుకూరు, జనవరి5, ప్రభాతవార్త** ఫించన్ల పంపిణీలో మన రాష్ట్రం అగ్రస్థానంలో ఉందని వ్యవసాయశాఖామంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలకేంద్రంలోని మత్స్యకళాశాల ఆవరణంలో మండలానికి సంబంధించి వైయస్సార్ పెన్షన్ కానుక 3వేల పెంపు నూతన పెన్షన్ల పెంపు కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతినెలా పెన్షన్ పంపిణీ ఏ రాష్ట్రంలో జరగని విధంగా ఇంతపెద్దఎత్తున పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఇచ్చిన మాటకు కట్టుబడి విడతల వారీగా 3వేల పెన్షన్ మొత్తాన్ని పెంచిన ఘనత సీఎం జగన్మోహన్‌రెడ్డికి దక్కిందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఎవరి ప్రమేయం లేకుండా సచివాయాల ద్వారా పారదర్శకంగా ఏడాదికి రెండుసార్లు నూతన పెన్షన్లను పంపిణీ చేయడం జరిగిందన్నారు. ప్రతినెలా రాష్ట్రవ్యాప్తంగా 66,08,225మంది లబ్ధిదారులకు 1959.38కోట్ల పెన్షన్లు కేటాయిస్తున్న ఘనత ముఖ్యమంత్రికే దక్కిందన్నారు. అలాగే జిల్లాలో 319952మంది లబ్ధిదారులకు 95.54కోట్ల చెల్లిస్తుందన్నారు. ఒక్క సర్వేపల్లి నియోజకవర్గంలో 40732మందికి 12.25కోట్లు ఖర్చుచేస్తుందన్నారు. ముత్తుకూరు మండలంలో 7680మందికి 2.32కోట్లు చెల్లిస్తున్నామన్నారు. ఎన్నికలు దగ్గరపడే కొద్ది చంద్రబాబునాయుడు ఆంధ్రరాష్ట్ర ప్రజలను మోసం చేసేందుకు ముందుకొస్తున్నారు. కనీషన్ల సోమిరెడ్డి నియోజక వర్గంలో ఎక్కడ కమీషన్ ఇస్తారా అంటూ తిరిగే వ్యక్తి సర్వేపల్లి నియోజకవర్గాన్ని ఏ విధంగా పట్టించుకుంటాడని ఆయన అన్నారు. ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీ లను సీఎం ముందుకు వెళ్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ మెట్టా విష్ణువర్ధన్‌రెడ్డి, వైసీపీ సీనియర్ నాయకులు ఈదురు రామ్మోహన్‌రెడ్డి, మునుకూరు రవికుమార్‌రెడ్డి, నెల్లూరు శివప్రసాద్, ఎంపీపీ గండవరం సుగుణ, పంటపాలెం సర్పంచ్ ఆలపాక సీనయ్య, ఉపసర్పంచ్ బ్రహ్మానందం, పల్లంరెడ్డి జనార్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సంగం భీమేశ్వరస్వామి సన్నిధిలో విచారణ

**సంగం జనవరి 5 ప్రభాతవార్త** సంగం మండలం చెర్లో వంగల్లు గ్రామంలో దేవాదాయశాక ఇనస్పెక్టర్ చైతన్య విచారణ చేపట్టారు. 82 గ్రాములు బంగారు పురాతన కాసుల దండ మాయమైన విషయంపై ఆలయంలో ఆయన విచారణ చేపట్టారు. ఈకార్యక్రమంలో దేవాలయం కమీటి సభ్యులు, పలువురు గ్రామ పెద్దలున్నారు.



## వైద్యశాఖలో మెరిట్ జాబితా విడుదల

**నెల్లూరువైద్యం, జనవరి5, ప్రభాతవార్త** వైద్య ఆరోగ్యశాఖలో ఆత్మకూరు జిల్లా ఆసుపత్రి నందు డైస్ విభాగంలో ఖాళీగా ఉన్న పోస్టులకు సంబంధించిన ప్రొవిజనల్ మెరిట్ జాబితాను విడుదల చేశామని డీఎంహెచ్ఓ డాక్టర్ ఎం పెంచలయ్య శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మెడికల్ ఆఫీసర్ 01, ఆడియాలజిస్ట్, కం స్పీచ్ థెరపిస్ట్ 01, డెంటల్ టెక్నీషియన్ 01, పోస్టులకు కాంట్రాక్టు విధానంలో ధరఖాస్తు చేసుకున్న అభ్యర్ధుల వివరాలను ఎస్సీఎస్‌నెల్లూరు.ఏపి.జీవోవి.ఇన్/నోటీసు/రిక్రూట్‌మెంట్ అనే వెబ్‌సైట్ నందు ఉంచామన్నారు. అభ్యర్ధులు పరిశీలించుకుని ఏమైనా అభ్యంతరాలు ఉంటే ఈనెల 8వ తారీఖు సాయంత్రంలోపు సంతపేటలోని వైద్యశాఖ కార్యాలయంలో రాతపూర్వకంగా అందించాలని డీఎంహెచ్ఓ ఆ ప్రకటనలో కోరారు.

# మీ బిడ్డలకు అయితే ఇలా పెడతారా?

**చిమిడిన అన్నం.. కూరలు సరిపోకుండా ఎలా తినాలి**
**స్టోర్ రూమ్‌లో స్టాకు ఏమైంది?**
**సంక్షేమాధికారిపై రాష్ట్ర సివిల్ సప్లయ్ కమీషన్ సభ్యురాలు ఆగ్రహం**





**కోవూరు జనవరి 5 ప్రభాతవార్త** స్థానికంగా ఉండరు.... సకాలంలో విధులకు హాజరుకారు...... వసతిగృహాంలో విద్యార్ధులకు సరిపడ సరుకులు స్టాకు ఉండదు. ఈవిధంగా చిమిడిపోయిన అనం, సరిపోని కూరలను మీబిడ్డలకు అయితే పెడతారా అని రాష్ట్ర సివిల్ సప్లయ్ కమీషన్ సభ్యులు జి.దేవి ఆగ్రహం వ్యక్తం చేశారు. కోవూరులోని సాంఘిక సంక్షేమ బాలికల వసతి గృహం సముదాయంలో శుక్రవారం ఆమె ఆఖస్మికంగా తనీఖిలు చేపట్టారు. తనీఖి సందర్భంగా సంబందిత సంక్షేమాధికారి జ్యోతిరాణి సకాలంలో విధులకు హాజరు కాలేదు అనంతరం ఆమె వంట గదిలో విద్యార్ధుల కొరకు తయారు చేసిన అన్నంను పరిశీలించి తిని చూసిన ఆమె తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. అన్నం పూర్తిగా చిమిడిపోయి వుండడమే కాకుండా వండిన చికిన్ కూడా సక్రమంగా లేకపోవడంతో ఇటువంటి నాసిరకం బోజనాన్ని సంక్షేమ అధికారిణి ప్రశ్నించారు. స్టోర్‌రూంలో సైతం స్టాకు సరిగా లేకపోవడం, విద్యార్ధులకు రాగి జావ కాసి ఇస్తున్న బెల్లం కూడా పురుగులు పట్టి ఉండడం పట్ల ఇదే ఏమిటని సంక్షేమాధికారిణి ప్రశ్నించారు. విద్యార్ధుల ఆరోగ్యంపై నిర్లక్ష్యం చూపిస్తున్న సంక్షేమాధికారిణి, అదేవిధంగా అన్నం కూరలను నాసిరకంగా తయారు చేసిన వంటమనిషిని వెంటనే సస్పెండ్ చేయాలని సంఘటనా స్ధలంలో ఉన్న జిల్లా సాంఘిక సంక్షేమాధికారి రమేష్‌కు సూచించారు. ఒకవైపు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి వసతి గృహంలో చదువుతున్న విద్యార్ధుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక చర్యలు తీసుకొని నాణ్యమైన బియ్యాన్ని పంపీని చేస్తున్న సంక్షేమాధికారి నిర్లక్ష్యం కారణంగా విద్యార్ధులు అవస్తలు పడుతున్నారని అన్నారు. ఇకనైనా సంక్షేమాధికారులు తమ తీరు మార్చుకొని ముఖ్యమంత్రి ఆదేశించిన విధంగా సరైన మెనును విద్యార్ధులకు ఇవ్వకపోతే అటువంటి వారిపట్ల శాఖపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. విద్యార్ధులకు ఏమైన సమస్యలు ఉంటే తమకు ఫోన్ చేయాలని సూచించారు. అనంతరం అదే ప్రాగణంలో మూడు వసతి గృహాలను పరిశీలించారు. జిల్లా బిసి సంక్షేమాధికారి వై.వెంకటయ్య, డిటిడబ్ల్యు పరిమళ, సివిల్ సప్లయ్ డిఎం నరసింహారావు, కోవూరు ఎస్‌డబ్ల్యు తిరుపతయ్య, సంక్షేమాధికారులున్నారు.

## నగరంలో ఐజీ ఆకస్మిక తనిఖీ

**నెల్లూరు క్రైమ్, జనవరి 5, ప్రభాతవార్త** గుంటూరు ఐజీ విజయపాల్ రాజ్ శుక్రవారం నెల్లూరు నగరంలోని చిన్న బజార్ పోలీసు స్టేషన్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరలో జరగనున్న సాధారణ ఎన్నికల దృష్ట్యా స్టేషన్ల పరిధిలోని రౌడీ షీటర్లను ముందస్తుగా బైండోవర్ చేసుకోవడం జరిగిందన్నారు. ఎన్నికల సమయంలో శాంతి భద్రతలకు ఎటువంటి ఆటంకం కలగకుండా ముందస్తు ప్రణాళిక చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అందులో భాగంగానే స్టేషన్లను తనిఖీ చేస్తూ సిబ్బందిని ఎన్నికలకు అప్రమత్తం చేస్తున్నామని వెల్లడించారు. అంత క్రితం చిన్న బజార్ స్టేషన్‌లోని రికార్డులను పరిశీలించి కేసుల పూర్వ పరాలను అడిగి తెలుసుకున్నారు. స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుల పట్ల మర్యాదపూర్వకంగా ప్రవర్తించాలని స్టేషన్ అధికారులకు సిబ్బందికి సూచించారు. ఈ తనిఖీలలో ఆయన వెంట నగర, నెల్లూరు రూరల్ డీఎస్పీలు శ్రీనివాసరెడ్డి, వీరాంజనేయరెడ్డి ఇతర అధికారులు పాల్గొన్నారు.

# అర్హత ఉన్నవారికి పింఛన్ ఇప్పించే బాధ్యత నాది



**వెంకటాచలం జనవరి 5 ప్రభాతవార్త** అర్హత కల్గిన ప్రతి లబ్ధిదారునికి పింఛన్ మంజూరు చేయించి ఇచ్చే బాధ్యత నాదిని ఎవ్వరు అందోళన చెందవలలిన అవసరం లేదని నేరుగా మీ ఇంటి వద్దకే వాలీంటర్లు వచ్చి పింఛన్ అందించే బాధ్యత మీ ఇంటి బిడ్డగా నాదని మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి పేర్కొనారు. వెంకటాచలంలోని మండల పరిషత్ కార్యలయంలో శుక్రవారం వైయస్సార్ పెన్షన్ కానుక కార్యక్రములో మంత్రి కాకాణి పాల్గోన్నారు. అనంతరం మంత్రి మాట్లడుతూ దేశంలో ఎక్కడలేని విదంగా సచివాలయ వ్యవస్ధను ఏర్పాటు చేసి రాజకీయాలకు అతీతంగా అర్హత కల్గిన లబ్ధిదారునికి ప్రతి పదకం నేరుగా లబ్ధిదారుని ఖాతాలో జమ చేయటం అబీనందనీయం అన్నారు. గతంలో పింఛన్ కావలంటే జన్మభూమి కమిటి సభ్యులు చుట్టు తిరగవలసిన వచ్చేది అన్నారు. ఇప్పదు ఎవ్వరి దగ్గరకు రాకుండా నేరుగా సచివాలయంలో దరాఖస్తు చేసుకుంటే పింఛన్ మంజూరు అవుతుందన్నారు. ఇచ్చిన మాట ప్రకారం 2 వేలు నుంచి విడతలవారిగా 3 వేలుకు పింఛన్ పెంచి ఇచ్చిన మాటను నిలబెట్లుకున్న ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డికే దక్కిందన్నారు. సర్వేపల్లి నియోజక వర్గంలో పేదలకు భూ పంపిణి జరుగుతూంటే సోమిరెడ్డికి నిద్రపట్టడం లేదన్నారు. నిత్యం అదికారులను బెదిరించడం, కోర్టుకు లాగుతాని బెదిరిస్తున్నాడు. సోమిరెడ్డి ఎన్ని బెదిరింపులకు గురి చేసిన సర్వేపల్లి నియోజక వర్గంలో పేదల భూ పంపిణిని అపలేరన్నారు. పారదర్శకం అర్హత ప్రమాణికం అందరికి పింఛన్ పంపిణి చేస్తు న్నామన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతి హామీ అమలు చేయటం జరిగిందన్నారు. ఎంపిపి మందా కవిత, ఉపఎంపిపి కనుపూరు కోదండ రామిరెడ్డి, తహాశీల్దార్ నరేష్, ఎంపీడివో జడ్పిటిసి సభ్యులు పోట్లూరి సుబ్రహ్మణ్యం, నాయకులు జిల్లా వైసిపి అదికార ప్రతినిది మండల వెంకటశేషయ్య, మండల కన్వీనర్ మోహన్‌నాయడు ఈదగాలి ఎంపీటిసి సబ్యులు రగనందన్‌రెడ్డి కోదూరు ప్రదీప్ కుమార్‌రెడ్డి పాల్గోన్నారు.

# సంపూర్ణంగా హామీలు అమలు చేసిన ముఖ్యమంత్రి



**నెల్లూరు అర్బన్.జనవరి5,ప్రభాతవార్త** ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన ప్రతిఒక్క హామీని సంపూర్ణంగా అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డికే దక్కిందని జిల్లా ప్రజాపరిషత్ చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ పేర్కొన్నారు. శనివారం నవరత్నాలు-ద్వైవార్షిక నగదు మంజూరు కార్యక్రమంలో అర్హులై ఉండి ఏ కారణం చేతనైనా సంక్షేమ పథకాలు అందని వారికి నగదు పంపిణీ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయం నుండి సీఎం జగన్మోహన్‌రెడ్డి వర్చువల్‌గా ప్రారంభించగా, కలెక్టరేట్ తిక్కన ప్రాంగణం నుండి జిల్లా పరిషత్ చైర్మన్ ఆనం అరుణమ్మ, జాయింట్ కలెక్టర్ కూర్మనాథ్, జిల్లా అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జడ్పిచైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ మాట్లాడుతూ అర్హత ఉండి ఏ ఒక్కరూ కూడా సంక్షేమ పథకాలు అందకుండా ఉండకూడదని, వారికి కూడా సంక్షేమ పథకాలు అందించాలని ఏడాదికి రెండుసార్లు నగదును లబ్ధిదారుల ఖాతాలకు ముఖ్యమంత్రి జమచేస్తున్నట్లు చెప్పారు. అన్నివర్గాల సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి ప్రజాసంక్షేమ పాలన అందిస్తున్నారని కోనియాడారు.

**12వేల మంది లబ్ధిదారులకు రూ.6.06కోట్ల లబ్ధి** ద్వైవార్షిక నగదు మంజూరులో భాగంగా జిల్లాలో వివిధ కారణాలతో సంక్షేమ పథకాలు అందని సుమారు 12,218మంది లబ్ధిదారులకు రూ.6,06,26,208నగదును ముఖ్యమంత్రి నేరుగా లబ్ధిదారుల ఖాతాలకు జమ చేశారని చెప్పారు. అర్హులైన ప్రతి ఒక్కరికి కూడా సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని చెప్పారు. సాంకేతిక కారణాలతో అర్హత ఉండి కూడా సంక్షేమ పథకాలు అందని లబ్ధిదారులను ఏడాదికి రెండుసార్లు గుర్తించి, సచివాలయాల ద్వారా ఆరు దశల నిర్ధారణ ప్రక్రియలో అర్హులైన ప్రతఇ ఒక్క లబ్ధిదారుడికి సంక్షేమ పథకాలను అందిస్తున్నట్లు చెప్పారు.

# మత్స్యకారులకు అండగా వైసిపి ప్రభుత్వం



**బిట్రగుంట, జనవరి 5 ప్రభాతవార్త** మత్స్యకారుల అభ్యున్నతికి వైసిపి ప్రభుత్వం ఎల్లప్పుడు అండగా వుంటుందని రాజ్యసభ సభ్యులు డాక్టర్ బీద మస్తాన్‌రావు చెప్పారు. బోగోలు మండలం చెన్నారాయునిపాళెం పంచాయతీలోని పాతపాళెం గ్రామంలో శుక్రవారం కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డితో కలిసి ఆయన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీద మాట్లాడుతూ మత్స్యకారుల సంక్షేమానికి గడిచిన నాలుగున్నర సంవత్సరాల కాలంలో అందించిన పథకాలు గురించి ఇంటింటికి తిరిగి ప్రజలకు వివరించారు. ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి మత్స్యకారులు అండగా నిలబడి ఆయన రుణం తీర్చుకోవాలన్నారు. కావలి శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ మత్స్యకారుల జీవనోపాధికి ఈ ప్రాంతంలో షిపింగ్ హార్బర్ నిర్మాణం అతి తక్కువ కాలంలోనే పూర్తి చేయడం జరిగిందన్నారు. త్వరలో దానిని రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి జాతికి అంకితం చేస్తారన్నారు. ఇక మీదట మత్స్యకారుల జీవనోపాధికి వలసలకు వెళ్లే అవకాశం వుండదన్నారు. షిపింగ్ హార్బర్ ప్రారంభంతో పాటు రామాయపట్నం పోర్టు పూర్తయితే ఈ ప్రాంతంలోఅనుబంధ సంస్థలు వచ్చే అవకాశం వుందన్నారు. అంతకుముందు రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్‌రావు, ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డిలు పాతపాళెం గ్రామంలో 15 లక్షల రూపాయలతో నిర్మించే పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణానికి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. అనంతరం వైఎస్ఆర్ పెన్షన్ కానుక పెంపు కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులకు పెన్షన్లు పంపిణీ చేశారు. రాష్ట్ర ఆప్కాప్ చైర్మన్ కొండూరు అనిల్‌బాబు, ఎంపిపి మేకల సుజాత, జెడ్పీటీసీ మద్దిబోయిన కీర్తన, మండల వైసిపి కన్వీనర్ మద్దిబోయిన వీరరఘు యాదవ్, జిల్లా మత్స్యకార సంఘం అధ్యక్షుడు కొండూరు శ్రీను, కావలి వైసిపి పట్టణ అధ్యక్షులు కేతిరెడ్డి శివకుమార్‌రెడ్డి, బోగోలు మండల వైసిపి యువత అధ్యక్షుడు మేకల శ్రీనివాసులు, అల్లూరు రూరల్ మండల కన్వీనర్ బీద రమేష్, ఎంపిడివో అమ్మిశెట్టి వెంకట సుబ్బారావు, వైసిపి నేతలు పాల్గొన్నారు.

## యనమదలలో బారత్ వికసిత్‌యాత్ర



**చేజర్ల జనవరి 5 ప్రభాతవార్త** చేజర్ల మండలంలోని యనమదల కోటి తీర్ధం గ్రామాలలో బిజెపి నాయకులు,మండల అధికారుల ఆద్వర్యంలో భారత్ వికసిత్ సంకల్పయాత్ర శుక్రవారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఈకార్యక్రమానికి బిజెపినాయకులు కుంకుబాలయ్యానాయుడు ముఖ్య అతిధిగా హాజరై అనంతరం ఆయన మాట్లాడుతు కేంద్రప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమపధకాలపై అవగాహన కల్పించారు. గ్యాస్ లేని మహిళలందరు ఉజ్వల గ్యాస్ కనక్షన్‌లకు ధరఖాస్తు చేసుకోవాలని కోరారు. అలాగే ఆయుష్‌మాన్ భారత్ ఆరోగ్య కార్డులకు ధరఖాస్తు చేసుకోవాలని ఈకార్డు ద్వారా ఉచితంగా వైద్యసేవలు కేంద్ర ప్రభుత్వం అందించనున్నాదని సూచించారు. వైద్యాధికారిణి మొహతాబ్, ఐసిడిఎస్ సూపర్ వైజర్ సురేఖ,ఎపిజిబి బ్రాంచ్ మేనేజర్ శ్రీనివాసులు, బిజెపినాయకులు పెంచలయ్య, అధికారులు,గ్రామస్తులు పాల్గోన్నారు.

## సచివాలయ సిబ్బందికి క్యాలెండర్లు, డైరీలు అందజేసిన అమరా



**కావలి, జనవరి 5 ప్రభాతవార్త** కావలి పట్టణంలోని 33వ వార్డులో సచివాలయ సిబ్బందికి క్యాలెండర్లు, డైరీలు, స్వీట్ బాక్సుల్ని ఆ వార్డు ఇన్‌చార్జ్, వైసిపి నేత అమరా వేదగిరి సుబ్బరాయుడు అందజేశారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని శుక్రవారం పంపిణీ చేసి వారి ప్రశంసలు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో వార్డు కన్వీనర్ పెసల వెంకటేశ్వర్లు, వాలంటీర్లు సాయిప్రియ, మందా జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఈవియంలపై బిఎల్‌వోలకు, ఓటర్లకు అవగాహన




**కావలి, జనవరి 5 ప్రభాతవార్త** రానున్న ఎన్నికలకు సంబంధించి ఈవియంల నిర్వహణపై బిఎల్‌వోలు, ఓటర్లకు కావలి ఆర్డీవో శీనానాయక్ అవగాహన కల్పించారు. కావలి మున్సిపల్ కార్యాలయంలో శుక్రవారం ఈ సదస్సును నిర్వహించారు. ఈవియంలను చూపిస్తూ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కావలి మున్సిపల్ కమిషనర్ జి.శ్రావణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కొడవలూరు మండలంలో విద్యుత్ సరఫరా అంతరాయం

**కొడవలూరు జనవరి 5 ప్రభాతవార్త** : కొడవలూరు మండల పరిదిలోని, నార్త్‌రాజుపాలెం విద్యుత్ సబ్‌స్టేషన్ నందు శనివారం ఉదయం 9గంటల నుండి మధ్యాహ్నం 12గంటల వరకు మరమత్తుల కారణంగా విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని మండల విద్యుత్‌శాఖ సహాయక ఇంజనీరు మొగిలి రాములు ఒక ప్రకటనలో తెలిపారు.

## పంచాయతీ అభివృద్ధికి సహకరించాలి



**కోవూరు, జనవరి 5 ప్రభాతవార్త :** కోవూరు మండలం లేగుంటపాడు గ్రామంలో ఇటీవల జగనన్న భూ హక్కు-భూ సర్వే కింద రైతులకు సంబంధించిన పొలాలను సర్వే చేయడం జరిగిందని, వాటికి సంబంధించి ఏమైనా రైతులకు సందేహాలు ఉంటే సంబంధిత గ్రామ రెవెన్యూ అధికారిని సంప్రదించాలని తహసీల్దార్ ఎం. పద్మజ అన్నారు. కోవూరు మండలం లేగుంటపాడు గ్రామ పంచాయతీలో శుక్రవారం గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామ పంచాయతీ అభివృద్ధికి గానూ ప్రణాళికలు రూపొందించేందుకు ఈ గ్రామ సభను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రజలు కూడా పంచాయతీకి చెల్లించాల్సిన వివిధ రకాల పన్నులను సకాలంలో చెల్లించి పంచాయతీ అభివృద్ధికి సహకరించాలన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జెట్టి రాజగోపాల్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు శ్రీనివాసులురెడ్డి, గ్రామ రెవెన్యూ అధికారి నాగేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి అశోక్‌కుమార్‌లు పలు సూచనలు చేశారు.

## రైలు ఢీకొని వ్యక్తి మృతి

**నెల్లూరు క్రైమ్, జనవరి 5, ప్రభాతవార్త** రైలు ఢీకొనడంతో గుర్తు తెలియని వ్యక్తి మృతిచెందిన సంఘటన స్థానిక కొడాయపాలెం రైల్వే గేటు సమీపంలో శుక్రవారం చోటు చేసుకుంది. మృతుడి వయస్సు సుమారు 45 నుండి 50 ఏళ్ల వయసు మధ్యలో ఉంటుందని రైల్వే పోలీసులు తెలిపారు. మృతుడు పింక్ రంగుపై తెలుపు రంగు డిజైన్ ఫుల్ హ్యాండ్ షర్ట్, ఆరెంజ్ కలర్ లుంగీ ధరించి ఉన్నాడు. మృతదేహాన్ని పోసుమార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించి రైల్వే ఎస్సై ఎన్.హరిచందన కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నారు.

## నేడు ఎమ్మెల్యేచే పింఛన్లు పంపిణీ

**కోవూరు, జనవరి 5 ప్రభాతవార్త** : కోవూరు మండలంలో నూతనంగా మంజూరైన 163 పింఛన్లను శనివారం మండల పరిషత్ ప్రాంగణంలో కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేయడం జరుగుతుందని ఎంపీడీవో శ్రీహరి తెలిపారు. ఈ మేరకు శుక్రవారం కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ మండలంలో పింఛన్లు మంజూరైన వారందరూ తప్పనిసరిగా శనివారం జరిగే పంపిణీ కార్యక్రమానికి హాజరయ్యేలా ఆయా పంచాయతీల కార్యదర్శులు చొరవ తీసుకోవాలన్నారు.

## యార్డ్ అభివృద్ధికి సహకరించాలి



**కోవూరు, జనవరి 5 ప్రభాతవార్త :** కోవూరు మండలం పడుగుపాడు యార్డ్‌కు సంబంధించి రైల్వే అధికారులు కాంట్రాక్టర్లను ఇబ్బందులకు గురి చేస్తున్న విషయాన్ని పడుగుపాడు రైల్వే కాంట్రాక్టు అసోసి యేషన్ అధ్యక్షుడు కోదండరామిరెడ్డి, ప్రధాన కార్యదర్శి రవికుమార్‌లు విజయవాడలోని డీఆర్ఎం కార్యాలయంలో డీఆర్ఎం నరేంద్రపాటిల్‌కు వినతిపత్రం అందజేశారు. ఇనమడుగు సెంటర్ ప్రాంతంలో ఉన్న రైల్వే యార్డ్‌లో చెట్లు, ఇనుప స్తంభాలు అడ్డుగా ఉండడం వలన తమ లోడింగ్‌కు అనేక ఇబ్బందులు పడుతున్నామని ఈ సందర్భంగ అసోసియేషన్ నేతలు డీఆర్ఎం దృష్టికి తీసుకెళ్లారు. ఇందుకు ఆయన స్పందించి ఇప్పటికే యార్డ్ అభివృద్ధికి 13 కోట్ల మేర నిధులు విడుదల చేయడం జరిగిందని,త్వరలోనే వచ్చి యార్డ్ ప్రాంతాన్ని పరిశీలిస్తానని ఈ సందర్భంగా అసోసియేషన్ నేతలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ నేతలు ఎం. వెంకటేశ్వరరావు, నాగరాజు, జయరామ్, తదితరులు ఉన్నారు.

## నవరత్నాలు కావవి.. నవమోసాలు



**కోవూరు, జనవరి 5 ప్రభాతవార్త :** కోవూరు పంచాయతీ పరిధిలోని కొత్తూరు రోడ్డు, హాల్ వీధి, తదితర ప్రాంతాల్లో శుక్రవారం కోవూరు నియోజకవర్గ ఇన్‌చార్జి పోలంరెడ్డి దినేష్‌రెడ్డి, జనసేన నేత సీహెచ్ శ్రీనివాసులురెడ్డి కలిసి ఇంటింటికీ పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. పేరుకు బటన్ నొక్కడం తప్ప నిధులు మాత్రం ఆశించిన మేర విడుదల కావడం లేదన్నారు. ఈ ప్రభుత్వంలో ఉద్యోగస్తులు కూడా 1వ తేది పింఛన్ తీసుకునే పరిస్థితి లేదన్నారు. నిత్యావసరాల ధరలతో పాటు సామాన్య ప్రజలు వాడే ప్రతి వస్తువు ధరలు ఆకాశాన్నం టుతున్నాయన్నారు. ఇప్పటికే ప్రజలు ఈ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తుతున్నారన్నారు. నవరత్నాలు కాదని, అవి నవమోసాలు అని ఈ సందర్భంగా ఆయన ఎద్దేవా చేశారు. కేవలం హామీలు ఇస్తున్నారే తప్ప వాటిని అమలు చేస్తున్న దాఖలాలు లేవన్నారు. ఎంతసేపటికీ తమ పార్టీ అధినేతను , జనసేన నేతను తిట్టడమే తప్ప ఆయన చేసింది ఏమీ లేదన్నారు. రానున్న ఎన్నికల్లో కోవూరులో టీడీపీ జెండా ఎగుర వేస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈ ప్రభుత్వం చేస్తున్న అరాచకాలు ప్రజలకు తెలుసని, అధికార పార్టీ అని ప్రజలు భయపడుతున్నారన్నారు. ఇప్పటికే ప్రజలు ప్రభుత్వాన్ని తరిమి కొట్టేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు మల్లారెడ్డి, నాటకరాణి వెంకట్, అత్తిపల్లి శివప్రసాద్‌రెడ్డి, బాల రవి, పెంచలయ్య,టి.అశోక్‌రెడ్డి, ఫైరోజ్,జహంగీర్,భాస్కర్‌రెడ్డి,శ్రీకర్‌రెడ్డి, విజయ్‌బాబు, ఉయ్యూరువేణు,చౌదరి, మల్లికార్జునరెడ్డి, మదన్, రఘురామ్, వెంకటేశ్వర్లు, పెదంద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## మదరసా నిర్వహణకు రూ.50వేల ఆర్ధికసాయం అందించిన జానీ మాస్టర్



**నెల్లూరు,జనవరి5 ప్రభాతవార్త-విద్య** వైపాకా ప్రభుత్వం మదరసాలను పట్టించుకోకపోవం విచారకరమని ప్రముఖ సినీ నృత్య దర్శకులు జానీ మాస్టర్ పేర్కొన్నారు. శుక్రవారం నగరంలోని స్థానిక పొదలకూరు రోడ్డులోని ప్రగతి నగర్‌లో గల మరదసా ఈ మునర్వా సంస్థ నిర్వహణకోసం రూ.50వేల వితరణచేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు జనసేన పార్టీ జిల్లా ప్రదాన కార్యదర్శి గునుకుల కిషోర్ ద్వారా తమకు మదరసా నిర్వహణకు నిధులు అవసరమని సమాచారం తెలుసుకోవం జరిగిందన్నారు. వెంటనే సంస్థను పరిశీలించి రూ.50వేల నగదును అందించామని, అలాగే ఓ ఏడాది పాటూ ప్రతి నెల రూ.10వేలు చొప్పున ఆర్ధిక సాయాన్ని కూడా అందించనున్నామన్నారు. 2019 నుండి ఈ సంస్థకు ప్రభుత్వం నుండి ఎటువంటి సాయం అందటంలేదని ఇది విచారకరమన్నారు. వైకాపా అధికారంలోని వచ్చిన నాటినుండి మదరసాలను నిర్వీర్యం చేసే దిశగా చర్యలు తీసుకుంటున్నారని అర్ధమౌతుందన్నారు. ఇప్పటికే పలుమార్లు తమ నాయకులు జిల్లా ఉన్నతాధికారులకు వినతి అందించినా నేటికీ సమస్య పరిష్కారం కాలేదన్నారు. ఇప్పటికి నిర్వాహకులు వారి సొంత నిధులనుండి కరెంటుబిల్లు, జీతాలు, మధ్యాహ్న బోజనం వంటిని భరించుకోవాల్సి వస్తుందని ఇది అత్యంత శోచనీయమన్నారు. గనుకుల మాట్లాడుతు ముస్లీంకు చిన్న తనంలో మదరసాలు కీలక పాత్ర పోషిస్తాయన్నారు. గతంలో మదరసాలకు సర్వశిక్షఅభియాన్ నుండి నిధులు మంజూరు అయ్యేవరి, అప్పడు విద్యార్థులు బాగా చదువుకునే వారన్నారు. ప్రస్తుతం వారికి నిధులు ఎందుకు మంజూరు చేయటంలేదో కూడా అర్ధం కావటంలేదని, దుయ్యబట్టారు. తమ ద్వారా సమస్య తెలుసుకుని వెంటనే రూ.50వేలు ఆర్ధిక చేయూత ఇచ్చిన జానీకి ధన్యవాదాలు తెలిపారు. పరిస్థితి ఇలానేఉంటే మదరసాల నిర్వహణకు ఉద్యమించనున్నామన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు షాన్వాజ్, మస్తాన్, షాజహాన్, ప్రశాంత్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## మేకపాటి వ్యవసాయ కళాశాలలో ఘనంగా ఫ్రెషర్స్‌డే వేడుకలు



**ఉదయగిరి,జనవరి5,ప్రభాతవార్త** మండలకేంద్రమైన ఉదయగిరిలోని శ్రీ మేకపాటి గౌతమ్‌రెడ్డి వ్యవసాయ కళాశాలలో ఫ్రెషర్స్‌డే వేడుకలను కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ పి.గోపికృష్ణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఉదయగిరి సివిల్ కోర్టు జడ్జి కె.అంజయ్య,ఉదయగిరి సర్కిల్ ఇన్స్పెక్టర్ బి.గిరిబాబు ముఖ్య అతిధులుగా పాల్గొని జ్యోతిప్రజ్వలతో కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మారుమూల మెట్టప్రాంతమైన ఉదయగిరిలోని వ్యవసాయకళాశాల ఏర్పాటు చేయడం గర్వకారణమని,అందుకు ఎంతో కృషిచేసిన నెల్లూరు జిల్లా మాజీపార్లమెంట్ సభ్యులు మేకపాటి రాజమోహన్‌రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.దాదాపు 230కోట్ల రూపాయల విలువైన 107ఎకరాల ఇంజనీరింగ్ కళాశాల స్థలాన్ని ప్రభుత్వాన్ని ఉచితంగా అందించడం వలనే ఈ వ్యవసాయకళాశాల ఏర్పడిందని తెలిపారు.70మంది ఇంజనీరింగ్ కళాశాల సిబ్బంది వ్యవసాయకళాశాలలో ఉద్యోగాలు వచ్చాయని అందుకు ఆయన ఎంతో కృషి చేశారని తెలిపారు.సర్కిల్ ఇన్స్పెక్టర్ గిరిబాబు మాట్లాడుతూ కళాశాల ఫ్రెషర్స్‌డే సందర్భంగా విద్యార్థులకు శుభాకంక్షలు తెలిపారు.విద్యార్థినీవిద్యార్థులు మత్తుపదార్ధాలకు దూరంగా ఉంటూ విద్యాభ్యాసాన్ని కొనసాగించి జీవింతలో ఉన్నత శిఖరాలను అందుకోవలని తద్వారా తల్లిదండ్రులకు,చదువు చెప్పిన ఉపాధ్యాయులకు,దేశానికి మంచి తీసుకురావాలని తెలిపారు.వ్యవసాయ రంగంలో భారతదేశ అభివృద్ధి ఉపయోగపడే విధంగా విద్యార్థినీ విద్యార్థులు ఎదగాలని ఆకాంక్షించారు.అనంతరం విద్యార్థినీ విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు కన్నులవిందుగా జరిగాయి.ఉదయగిరి సర్కిల్ పరిధిలో ప్రభుత్వ పాఠశాలలో,కళాశాలల్లో విద్యార్థినీ విద్యార్థులకు మత్తుపదార్ధాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ విద్యార్థులతో స్నేహపూరిత వాతావరణం కలిగి ఉండేలా చర్యలు చేపట్టి ఎక్కడా కూడా ఎలాంటి చట్టవ్యతిరేక కార్యకలాపాలు జరగకుండా శాంతిభద్రతలను కాపాడుతున్నందుకు కళాశాల యాజమాన్యం సిఐ గిరిబాబును ప్రత్యేకంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కళాశాల వ్యవసాయకళాశాల విభాగాదిపతులు,భోదన,బోదనేతర సిబ్బంది పాల్గొన్నారు.

## జాయింట్ కలెక్టర్ చే అంగన్‌వాడీ కేంద్రం తనీఖి



**బిట్రగుంట జనవరి 5 ప్రభాతవార్త** బోగోలు మేజర్ పంచాయితీలోని రాజా వీధిలో శుక్రవారం జిల్లా జాయింట్ కలెక్టర్ రోణంకి కూర్మనాద్ అంగన్‌వాడీ కేంద్రాన్ని ఆఖస్మికంగా తనీకి చేశారు.రాష్ట్ర వ్యాప్తంగా అంగన్‌వాడీ కార్యకర్తలు తమ డిమాండ్ల సాధనకోసం సమ్మె చేస్తుండడంతో స్ధానిక రెవిన్యూ అధికారులు సచివాలయ సిబ్బంది సహాకారంతో పౌష్టికాహారం పంపిణికి చేసిన ఏర్పాట్లు పరిశీలించి గర్బవతులకు,బాలింతలకు స్వయంగా ఆయన పంపిణి చేశారు.ఐసిడిఎస్ అధికారుల సహాకారంతో ఏర్పాటు చేస్తున్న ప్రత్యామ్నాయ విధానంపై ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు.ఈయన వెంటన తహసిల్దారు హేమంత్‌కుమార్,ఐసిడిఎస్ సూపర్‌వైజర్ కోటేశ్వరీ, సచివాలయ,రెవిన్యూ సిబ్బంది పాల్గోన్నారు.

## చెత్త తరలింపునకు చర్యలు



**నెల్లూరు కార్పొరేషన్,జనవరి5,ప్రభాతవార్త** నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలోని స్ధానిక వై.ఎం.సి.ఏ మైదానంలో ప్రైవేటు కార్మికులచే సేకరించిన చెత్తను తరలించుటకు చర్యలను శుక్రవారం నెల్లూరు నగర పాలక సంస్థ కమిషనర్ వికాస్‌మర్మత్ పర్యవేక్షించారు.కార్పొరేషన్ కార్మికులు సమ్మెలో భాగంగా పలు డివిజన్లలోని ప్రైవేటు కార్మికుల ద్వారా తరలించబడిన చెత్తను స్ధానిక వైఎంసిఏ మైదానంకు తరలించిన పిదప దొంతాలిలోని డంపింగ్ యార్డ్‌కు తరలింపు చర్యలను ఎప్పటికప్పుడు పూర్తి చేయవలసినదిగా కమిషనర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.ఇందులో భాగంగా ప్రజలకు ఎటువంటి అంతరాయం,దుర్వాసన,ఇబ్బందులు కలుగకుండా తగు జాగ్రత్తలు పాటించాలని కమిషనర్ సూచించారు.

# రైతుల సమస్యలు పరిష్కరించాలంటు వినతి

సీతారామపురం జనవరి 5 ప్రభాతవార్త మండలంలోని ప్రతి రైతు సమస్యను తొందరగా పరిష్కరించాలని తహసిల్దారు ఎం.కె సుధాకర్‌రావును మాజీ జడ్‌పిటిసి దుగ్గిరెడ్డి గురవారెడ్డి ,రాష్ట్ర బిసి కార్పోరేషన్ పి.సి అల్లూరు రాజులు కోరారు.శుక్రవారం సింగారెడ్డిపల్లి సచివాలయంలో రైతులతో కలిసి తహసిల్దారును కలిశారు. ఈ సందర్భంగా మండలంలో అనేక భూ సమస్యలతో రైతులు పంటలు వేసుకోలేక సతమత ౦మౌతున్నారని వారి సమస్యలను తొందరగా పరిష్కరించాలని అన్నారు.అలాగే పొలాలకు మీటర్లు బిగించుకు నేందుకు రైవిన్యూ కార్యలయాల ద్వారా వచ్చే అను మతులను త్వరగా రైతులకు ఇవ్వాలని కోరారు.

ఈ కార్యక్రమంలో సొసైటీ అద్యక్షులు తిరిపాల్,మాజీ సర్పంచ్ పాణం చంద్రమౌళి,గండిపాళెం మాజీ ఎంపిటిసి పాముల రమణయ్య,జిల్లా వైసిపియూత్ జాయింట్ సెక్రటరీ ముద్దు కృష్ణమరాజు, సీనియర్ వైసిపి నాయకులు తిరుపతయ్య,అబ్బిరెడ్డి,రైతులు పాల్గోన్నారు.



## గర్భవతులకు, బాలింతలకు పౌష్టికాహారం పంపిణీ



**కోవూరు, జనవరి 5 ప్రభాతవార్త** : కోవూరు మండలంలోని అన్ని అంగన్‌వాడీ కేంద్రాల పరిధిలో శుక్రవారం గర్భవతులకు, బాలింతలకు ఇవ్వాల్సిన వైఎస్సార్ సంపూర్ణ పోషకాహార కిట్లను గ్రామ సచివాలయ ఉద్యోగులు, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ల పర్యవేక్షణలో అందజేయడం జరిగిందని ఎంపీడీవో శ్రీహరి తెలిపారు. కోవూరు పంచాయతీ పరిధిలోని పెళ్లకూరు కాలనీలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం గర్భవతులకు, బాలింతలకు టేక్ హోమ్ రేషన్ కింద వైఎస్సార్ సంపూర్ణ పోషణ ఆహార కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా అధికారుల ఆదేశాల మేరకు వీటిని గర్భవతులకు, బాలింతలకు పంపిణీ చేసేలా ప్రత్యేక చొరవ తీసుకున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కోవూరు ప్రాజెక్టు సీడీపీవో జ్యోతి, సూపర్‌వైజర్ రాధిక, తదితరులు ఉన్నారు.

## రైల్వే కార్మికుని కుటుంబానికి మజ్దూర్ యూనియన్ ఆర్థిక సహాయం



బిట్రగుంట, జనవరి 5 ప్రభాతవార్త విజయవాడ రైల్వే డివిజన్ పరిధిలోని బిట్రగుంట పిడబ్ల్యుఐ విభాగంలో పనిచేస్తూ మృతి చెందిన రైల్వే కార్మికుడు ఎస్.రాములు కుటుంబ సభ్యులకు మజ్దూర్ యూనియన్ డివిజనల్ సెక్రటరీ లీల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. బిట్రగుంట పిడబ్ల్యుఐ కార్యాలయంలో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో మజ్దూర్ యూనియన్ డివిజనల్ సెక్రటరీ లీల పాల్గొని మృతి చెందిన రాములు సతీమణికి 2 లక్షలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైల్వే కార్మికుల సంక్షేమంతో పాటు సమస్యల పరిష్కారానికి మజ్దూర్ యూనియన్ అండగా వుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మజ్దూర్ యూనియన్ బిట్రగుంట బ్రాంచి చైర్మన్ వి.ఎస్.బాబు, కార్యదర్శి నవీన్, యూనియన్ నాయకులు మద్దిబోయిన శేఖర్, డి.ఎస్.మైథిల్, రఘు, శ్రీహరి, ఇంజనీరింగ్ కార్మికులు పాల్గొన్నారు.

## మెడకు ఉరితాడులతో అంగన్‌వాడీలు నిరసన



**వరికుంటపాడు,జనవరి 5,ప్రభాతవార్త :** గత కొన్ని రోజులుగా తమ ప్రధాన డిమాండ్ల పరిష్కారం కోసం నిరంతర పోరాటం చేస్తున్న అంగనవాడీ లు శుక్రవారం మరో విన్నూత పద్దతిలో నిరసన వ్యక్తం చేశారు.మెడకు ఉరితాడులు బిగించుకొని ప్రభుత్వం తీరు పై విరుచుకుపడ్డారు.ఇదేమి రాజ్యం దొంగల రాజ్యం దోపిడి రాజ్యం అంటూ నినదించారు.25 వ రోజు తహాశీల్దార్ కార్యాలయం వద్ద అంగన్‌వాడీ వర్కర్, హెల్పర్ యూనియన్ నాయకురాలు షేక్ రజియా మాట్లాడుతూ ముఖ్యమంత్రి తన మొండి వైఖరిని విడనాడి అంగన్‌వాడీ లకు కనీస వేతనం అందేలా చూడాలని డిమాండ్ చేశారు.తమ డిమాండ్‌లు పరిష్కారం కాక పోతే ఆమరణ నిరహార దీక్షలు చేపడతామని హెచ్చరించారు.ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తమ కు వేతనాలు పెంచుతున్నట్లు వెంటనే జివో ను విడుదల చేయాలని కొరారు.ఈ కార్యక్రమములో యూనియన్ నేతలు విజయలక్ష్మి,అంగన్‌వాడీ కార్యకర్తలు,ఆయాలు పాల్గొన్నారు.

## మేకపాటి రాజగోపాల్ రెడ్డికి అయ్యప్ప ప్రసాదం అందజేత



**వరికుంటపాడు,జనవరి 5,ప్రభాతవార్త :** రానున్న ఎన్నికల్లో ఉదయగిరి నియోజకవర్గంలో మేకపాటి రాజగోపాల్‌రెడ్డి భారీ మెజారిటి తో గెలిపొందాలని శబరిమలలో అయప్ప స్వామి ని వేడుకొని,ప్రసాదాన్ని మేకపాటి రాజగోపాల్‌రెడ్డికి మండలంలోని వైకాపా యువజన నాయకులు అందజేశారు.పెద్దిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన అడుసుమల్లి సిసింద్రి,కొమటిగుంట్ల శివ,విరువూరు గ్రామానికి చెందిన మారంరెడ్డి శివ,టి.కొండారెడ్డిపల్లి యర్రగూటి చెంచురెడ్డి లు మేకపాటి ని కలిసి అయ్యప్ప స్వామి ప్రసాదాన్ని అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ నాయకుడు ఎమ్మెల్యే కావాలనీ,జగనన్న తిరిగి ముఖ్యమంత్రి కావాలని ఆ హరిహరుని వేడుకున్నామని తెలిపారు.

## టివిఎస్ ఎక్సెల్ ను కారు ఢీ... వ్యక్తికి గాయాలు

**మనుబోలు,జనవరి 5,ప్రభాతవార్త :** చెన్నై కలకత్తా జాతీయ రహదారిపై మనుబోలు పోలీస్ స్టేషన్ వద్ద శుక్రవారం సాయంత్రం టివిఎస్ ఎక్సెల్ ను కారు ఢీ కొనింది.ఈ ప్రమాదంలో స్థానిక అంబేద్కర్ నగర్ కు చెందిన అడపాల పెంచలయ్య అనే వ్యక్తి కి తృటిలో ప్రమాదం నుండి బయటపడ్డాడు.పెట్రోల్ బంకులో పనిచేసి ఇంటికి వెళ్తు హైవేలో టివిఎస్ ఎక్సెల్ పై కుడి వైపుకు తిరగడంతో వెనుకవస్తున్న కారు వేగంగా ఢీ కొంది.ఈ తీవ్రతకు పెంచలయ్య ఎగిరి డివైడర్ పై పడ్డాడు.దీంతో పెంచలయ్య పెద్ద గండం తప్పింది .కారు ముందు భాగం ధ్వంసం అయింది.

## సామజిక బస్సుయాత్రను విజయవంతం చేయాలి



**వెంకటాచలం జనవరి 5 ప్రభాతవార్త** నేడు ముత్తుకూరులో జరిగే సామజీక బస్సు యాత్రను విజయవంతం చేయాలని జిల్లా వైసిపి ఉపాద్యాక్షులు మందల వెంకటశేషయ్యయ పిలుపు నిచ్చారు.వెంకటాచలంలోని మండల పరిషత్ కార్యలయంలో శుక్రవారం విలేకర్ల సమావేశము ఏర్పాటు చేసి మాట్లాడారు.ముఖ్యమంత్రి ప్రతి ఒక్కరి సామజీక సాదికార దిశగా అడుగులు వేస్తూన్నారని అన్ని వర్గాలు సంక్షేమ కోసం సామజీక న్యాయం జరుగుతుందన్నారు.ప్రతి గ్రామ నుంచి వైసిపి నాయకులు కార్యకర్తలు సామజీక బస్సు యాత్రలో పాల్గోన్ని విజయవంతం చేయాలిని కోరారు.ఈకార్యక్రములో ఎంపిపి మందా కవిత,ఉప ఎంపిపి కోదండరామిరెడ్డి,రఘునందన్‌రెడ్డి,శివ తదితరులు పాల్గోన్నారు.

## జిల్లా స్థాయి చెకుముకి పోటీలను విజయవంతం చేయండి



**కావలి రూరల్, జనవరి 5 ప్రభాతవార్త** జనవిజ్ఞాన వేదిక కావలి పట్టణ శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 7వ తేది స్థానిక విశ్వోదయ బాలుర ఉన్నత పాఠశాలలో జరిగే జిల్లా స్థాయి చెకుముకి పోటీలను విజయవంతం చేయాలని జెవివి కావలి పట్టణ అధ్యక్షులు తోట వెంకటేశ్వర్లు కోరారు. ఈ పోటీలలో దాదాపు జిల్లా మొత్తం 50 టీములు పాల్గొంటాయని ఒక్కో టీములో ముగ్గురు విద్యార్థుల చొప్పున 150 మంది విద్యార్థులు పాల్గొంటారని తెలిపారు. విజేతలైన విద్యార్థులను ఫిబ్రవరిలో విజయవాడలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలకు పంపడం జరుగుతుందని తెలిపారు. ఈ పోటీలను జిల్లాలోని పాఠశాలల యాజమాన్యాలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు విజయవంతం చేయాలని కోరారు.

## జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సత్యనారాయణను కలిసిన అళహరి



**కావలి, జనవరి 5 ప్రభాతవార్త** జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొలిశెట్టి సత్యనారాయణను విశాఖ పట్నంలోని ఆయన స్వగృహంలో కావలి నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్‌చార్జ్ అళహరి సుధాకర్ మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కావలి నియోజకవర్గంలో జనసేన పార్టీ పరిస్థితులు, ప్రజల పక్షాన నిలబడి వైసిపి ప్రభు త్వంపై చేస్తున్న పోరాటాలు తదితర విషయాలను ఆ యన దృష్టికితీసుకెళ్లారు.త్వరలో కావలి నియోజకవర్గ జనసేన పార్టీకార్యాలయ ప్రారంభంపై కూడా చర్చిం చారు.

## సాహో ఫౌండేషన్ ద్వారా సంక్రాంతి కానుక పంపిణీ



**మర్రిపాడు ,జనవరి5,ప్రభాతవార్త :** మర్రిపాడు మండలంలో తల్లి లేదా తండ్రి లేదా తల్లిదండ్రులిద్దరూ లేని విద్యార్థులకు సాహో ఫౌండేషన్ ఆధ్వర్యంలో సంక్రాంతి కానుక పంపిణీ కార్యక్రమాన్ని మర్రిపాడు ఉన్నతపాఠశాలలో శుక్రవారం ప్రారంభించారు. ఈ కానుక ద్వారా ఒక్కొక్కరికి 1500రూపాయలు విలువ చేసే నిత్యావసర సరుకులను మండలంలోని రెండువందల మంది విద్యార్థులకు అందిస్తామన్నారు. ఈసందర్భంగా ఫౌండేషన్ వ్యవస్థాపకుడు పడచల నాగేశ్వరరావ్ మాట్లాడుతూ తల్లి, తండ్రి, తల్లితండ్రి ఇద్దరూ లేని విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపడం కోసం సాహో ఫౌండేషన్ ను ఏర్పాటు చేశామని దీని ద్వారా విద్యార్థులకు నిరంతరం అందుబాటులో ఉంటూ వారు జీవితంలో స్థిరపడే వరకు సహాయసహకారాలు అందిస్తామని వారు సంతోషంగా సంక్రాంతి పండుగను జరుపుకోవాలనే ఉద్దేశంతో వారికి సంక్రాంతి కానుకను అందజేస్తున్నా మన్నారు. మర్రిపాడు, చిలకపాడు, పొంగూరు ఉన్నత పాఠశాలలు, కస్తూరీబా గాంధీ విద్యాలయం, ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థుల తల్లిదండ్రులకు సంక్రాంతి కానుకను పంపిణీ చేశారు. మండలంలోని మిగిలిన పాఠశాలల విద్యార్థులు తల్లిదండ్రులకు శనివారం పంపిణీ చేస్తామన్నారు. ఈకార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి ధనలక్ష్మి, మర్రిపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి శాంతి, మర్రపాడు ఉన్నతపాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పద్మలత, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్స్‌పాల్ హనుమంతరాజు, విశ్రాంత మండల విద్యాశాఖాధికారి జాన్నా సత్యనారాయణ, మాజీ మండలాధ్యక్షుడు కటారి రమణయ్య, కదిరినాయుడుపల్లి ఉన్నతపాఠశాల ప్రధానోపాధ్యాయుడు రవి, సాహో ఫౌండేషన్ సభ్యులు సునీత, కర్యావుల రమణయ్య, కలిశెట్టి రాజేంద్రకుమార్, గంగాధర్, దువ్వూరు రవికుమార్, సుధాకర్, చెవుల శ్రీనివాసులు, ఉపాధ్యాయులు విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోండి



**ఉదయగిరి,జనవరి5,ప్రభాతవార్త** ఉదయగిరి మండలంలోని ఎంపిడివో కార్యాలయంలో ఎంపిడివో డి.ఈశ్వరమ్మ విలేకర్ల సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా ఆమె మాట్లాడుతూ జనవరి 10వ తేదీ నుండి మండలస్థాయి ఆడుదాం ఆంధ్ర కార్యక్ర మాలు ఈ నెల 23వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.గ్రామ సచివాలయ పరిధిలో జరిగిన క్రీడాపోటీల్లో గెలిచిన వారు మండల స్థాయి క్రీడల్లో పోటీ పడేందుకు సిద్ధంగా ఉండాలని ఆమె తెలిపారు.అంతేకాకుండా జనవరి 19వ తేదీన విజయవాడలోని స్వరాజ్ మై ధానంలో ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించనున్న 125అడుగుల భార తరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణకు ఔత్సాహికులు రావాలని ఆమె కోరారు.ఈ నెల 18వ తేదీన సాయంత్రం ఉదయగిరి నుండి బయలుదేరే బస్సులలో వెళ్లాలనుకునే వారిని ఉచితంగా విజయవాడకు పంపించడం జరుగుతుందని తెలిపారు.విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి వెళ్లదలిచినవారు ముందుగా గ్రామసచివాలయాల్లో పేర్లు నమోదు చేసుకోవాలని తెలి పారు .ఉత్సాహం ఉన్నవారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.ఈ నెల 7వ తేదీ ఆదివారం ఎంపిడివో కార్యాలయంలో జగనన్న పెన్షన్ పెంపు కార్యక్రమాన్ని ఉదయగిరి నియోజకవర్గ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్‌రెడ్డి చేతులమీదుగా పంపిణీ చేస్తామని తెలిపారు.ఈవోపీఆర్డి మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

## బస్సుషెల్టర్ ఆధునీకరణకు చర్యలు



**ఉదయగిరి,జనవరి5,ప్రభాతవార్త** మండలకేంద్రమైన ఉదయగిరి బస్టాండ్ సెంటర్లోని బస్సుషల్టర్‌ను ఆధునీకరిస్తున్నట్లు ఉదయగరి డిపో మేనేజర్ ఎమ్.శ్రీనివాసులు తెలిపారు.జనవరి 1వ తేదీన ప్రభాతవార్తలో పంచాయతీ అధికారుల నిర్లక్ష్యం అనే శీర్షికతో వెలువడిన వార్తకు అధికారులు స్పందించారు.ఉదయగిరి బస్సు డిపోలోని మేనేజర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రతికా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉదయగిరి పాతబస్టాండ్‌లో ఉన్న బస్సు షల్టర్ అనధికారకంగా మూతపడిపోయినట్లు అయ్యిందని పంచాయతీ శాఖ పట్టించుకోకపోవడంతో అనధికార హోర్డింగ్‌లు,అసాంఘీక కార్యకలాపాలు ఎక్కువ కావడం వలన ప్రయాణీకులు,ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.వర్షాకా లం,ఎండాకాలంలో ప్రయాణీకులు వేచి ఉండటానికి సరైన సదుపాయాలు బస్సు షల్టర్‌లో లేవని ఆయన తెలిపారు.అంతే కాకుండా అక్రమంగా అక్కడ పార్కింగ్ చేస్తున్న వాహనాల వలన సెంటర్లో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం కలుగుతుందని తెలిపారు.ఈ క్రమంలో పోలీస్‌శాఖ, పంచాయతీ శాఖలతో సమన్వయ కార్యచరణ రూపొందించి ప్రయాణీకులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చేయడానికి కార్యాచరణ అమలు చేస్తామని తెలిపారు.పరిశుభ్ర మైన పరిసరాలతో ప్రయాణీకులకు అవసరమైన సదుపాయాలు కల్పిస్తున్నామని,లైట్లు,ఫ్యాన్లు కూడా ఏర్పాటు చేస్తామని ఆయన తెలిపారు.ఉదయగిరి నుండి నెల్లూరువెళ్లు ఎక్స్‌ప్రెస్ బస్సులను ప్రయాణీకుల అభీష్టం మేరకు వారి ఇబ్బందులను తొలగించడానికి సంఘం ఊరిలో నుండి కాకుండా బైపాస్ మీదుగా మళ్లించడానికి చర్యలు చేపడుతున్నామన్నారు.గత కొన్ని నెలల నుండి ప్రయాణికుల నుండి అందిన ఫిర్యాదుల మేరకు బస్సు రూట్‌లో మార్పులు చేపడుతున్నట్లు ఆయన తెలిపారు.

## ప్రకృతి వ్యవసాయంపై అవగాహనా సదస్సు



**ఉదయగిరి,జనవరి5,ప్రభాతవార్త** మండలకేంద్రమైన ఉదయగిరిలోని సచివాలయ పరిధిలోని రైతుభరోసా కేంద్రంలో డిఆర్‌పి మునిరత్నం ప్రకృతి వ్యవసాయంపై ఐసిఆర్‌పి సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఉదయగిరి క్లస్టర్ పరిధిలోనిఉదయగిరి,సీతారామపురం,వరికుంటపాడు,దుత్తలూరు,మర్రిపాడు మండలాలకు చెందిన రైతుభరోసా కేంద్రాల సిబ్బందితో కలిసి ఈ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయంపై గ్రామాల్లోని రైతులకు మరింతలోతుగా అవగాహన కల్పించాలని అందుకు తగిన ఏర్పాట్లు చేసుకునే విధంగా వారిని ప్రోత్సహించానలి,ప్రకృతి వ్యవసాయం వైపు రైతులు ఆసక్తి చూపే విధంగా వారిని తగిన శిక్షణతో పాటు సహాయ సహకారాలు అందించాలని కోరారు.ఇప్పటివరకు ఉదయగిరి క్లస్టర్ పరిధిలో దాదాపు 620ఎకరాల్లో ప్రకృతి వ్యవసాయం వైపు రైతులు మొగ్గుచూపి ఆ దిశగా భూమిని సాగుచేస్తున్నారని తెలిపారు.రాబోయే రోజుల్లో మరిన్ని వందల ఎకరాలు ప్రకృతి వ్యవసాయ పరిధిలోకి తీసుకుని వచ్చే బాధ్యత సిబ్బందిదేనని తెలిపారు.ప్రకృతి వ్యవసాయం వలన కలిగే ఉపయోగాలను తక్కువ ఖర్చుతో నాణ్యమైన వ్యవసాయం చేయగలమని వారికి వివరించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్ ఆశీర్వాదం పాల్గొన్నారు.

## స్వమిత్వ పథకాన్ని సద్వినియోగం చేసుకోండి



**ఉదయగిరి,జనవరి5,ప్రభాతవార్త** నియోజకవర్గ కేంద్రమైన ఉదయగిరిలోని ఎంపిడివో మండల కార్యాలయంలో ఈవోపిఆర్డి మల్లికార్జున స్వమిత్వ పథకం గురించి సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉదయగిరి మం డల పరిధిలోని కృష్ణంపల్లి,ఆర్లపడియ,తిరుమలాపురం పంచాయ తీలలో స్వమిత్వ పథకంలో భాగంగా ప్రజలకు సర్వే సిబ్బంది సహ కరించాలని ఆయన కోరారు.స్వమిత్వ పథకం ద్వారా తమ ఇంటిని సర్వేయర్ల ద్వారా సర్వే చేయించుకుని హద్దులు నిర్ణయించుకుని ఇంటి ఆస్తి కార్డు పొందే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతి ష్టాత్మకంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టిందని తెలిపారు.రాబోయే రోజుల్లో ఇంటి హద్దుల విషయంలో గానీ,క్రయ విక్రయాలలోగానీ ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తమ ఇంటి కాగితాలు కలిగిన థాకలాలు కలిగి ఉంటారన్నారు.మండల పరిధిలోని గ్రామాలలో ఉన్న ప్రతిఒక్కరూ ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## సంపూర్ణ ఆరోగ్యరాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్‌ని చేయడమే లక్ష్యం

**పాస్‌పోర్టు పోయినది**
నా కుమార్తె కె.సోహన ఒరిజినల్ పాస్‌పోర్టు నెం: W7826070 హైదరాబాద్ పాస్‌పోర్టు ఆఫీస్ నుండి పొందిన పాస్ పోర్టు. ఇంటి నుండి ట్రంకు రోడ్డులో ఉన్న హాస్పిటల్‌కు పోవు మార్గంలో టౌన్‌హాల్ వద్ద పోయినది. దొరికిన వారు ఈ క్రింది ఫోన్ నెంబరుకు ఫోన్ చేయగలరు.నెం.9666685713, 9666685712 ఇట్లు యేటూరు సోహన్ ప్రమోద, భర్త కె.త్రినాథ్ డో.నెం.17/564, రజక వీధి, నెల్లూరు.

**సీతారామపురం జనవరి 5 ప్రభాతవార్త** సంపూర్ణ ఆరోగ్య రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్‌ను ఉంచడానికి సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యంగా పెట్టుకొని అడుగులు వేస్తు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని మాజీ జడ్‌పిటిసి



సభ్యులు దుగ్గిరెడ్డి గురవారెడ్డి పేర్కున్నారు.శుక్రవారం మండలంలోని సింగారెడ్డిపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష రెండో విడత కార్యక్రమంలో పాల్గొని వైద్యపరీక్షలు చేయించుకున్నారు. రోగులకు చేస్తున్న వైద్యసేవలపై ఆయన ఆరాతీశారు. అనంతరం ఆయన మాట్లాడుతు పేదల ఆరోగ్యానికి భద్రత కల్పించాలని సంపూర్ణ ఆరోగ్యంతో ప్రజలకు ఆనందాన్ని అందించాలని గొప్ప సంకల్పంతో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రభుత్వం అమలు చేస్తుందని తెలిపారు. ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంట్లోని కుటుంబసభ్యులకు అవసరమైన ఏడు రకాల పరీక్షలు చేసి వారి ఆరోగ్య సమస్యలను ముందుగానే గుర్తించి ఒక్కరూపాయి ఖర్చులేకుండా వైద్యసేవలు అందిస్తున్నారని వివరించారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర బిసి కార్పోరేషన్ డైరక్టర్ పిసి అల్లూరురాజు ,మండల వైసిపి కన్వీనర్ చింతంరెడ్డి సుబ్బారెడ్డి,సొసైటీ అధ్యక్షులు తిరిపాలు, ఇన్‌చార్జి ఎంపిడిఓ భార్గవి, గండిపాలెం మాజీ ఎంపిటిసి పాములు రమణయ్య, సర్పంచ్ దుర్గా ప్రసాద్‌యాదవ్, దుర్గం సంపూర్ణ, వైద్యాధికారిణి ఎ.స్వప్న,జెసిఎస్ కన్వీనర్ బాలినేని మాబయ్య, జిల్లావైసిపి యూత్‌జాయింట్ సెక్రటరీ పాలగిరి ముద్దు కృష్ణం రాజు, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

## సాగరంలో మెగా క్రికెట్ టోర్నమెంట్



**అనంతసాగరం ,జనవరి5,ప్రభాతవార్త :** మండల కేంద్రమైన అనంతసాగరంలో ఆత్మకూరు నియోజకవర్గం ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి జన్మదినోత్సవం సందర్భంగా మండల వైసిపి నాయకులు బట్రెడ్డి జనార్ధన్‌రెడ్డి సహకారంతో మెగా టోర్నమెంట్ నిర్వహించనున్నట్లు ఆర్గనైజర్లు , జాలిబాయ్స్ శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆత్మకూరులోని ఎమ్మెల్యే కాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి టోర్నమెట్ ఫ్లెక్సీని ఆవిష్కరించారు. అనంతసాగరం , మర్రిపాడు, కలువాయి మండలాల స్థాయిలో పోటీలు నిర్వహిస్తున్నట్లు, మొదటి బహుమతి 20వేలు, ద్వితీయ బహుమతి 10వేలు, నేటి నుంచి ఎంట్రీలు తీసుకుంటామని ఆర్గనైజర్లు తెలిపారు. ఈకార్యక్రమంలో వైసిపి నాయకులు బట్రెడ్డి జనార్ధన్‌రెడ్డి, ఆర్గనైజర్లు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ డిమాండ్లు నెరవేరే దాకా బెదిరింపులు కుదరవు



**కావలి, జనవరి 5 ప్రభాతవార్త** తమ డిమాండ్లు నెరవేరే దాకా ప్రభుత్వ బెదిరింపులకు బెదిరిపోయేది లేదని సిఐటియు నేతలు, అంగన్‌వాడీలు తీవ్ర స్థాయిలో హెచ్చరికలు చేశారు. కావలి ఆర్డీవో కార్యాలయానికి ఎదురుగా అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లు చేపట్టిన నిరవధిక సమ్మె శుక్రవారం నాటికి 25వ రోజుకు చేరుకుంది. ఈ శిబిరంలో సిఐటియు పట్టణ కార్యదర్శి వై.కృష్ణమోహన్, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు తాళ్ళూరు మాల్యాద్రి, అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్ నాయకులు టి.రఘురావమ్మ, సుభాషిణి, విజయలత, వజ్రమ్మ, పెంచలమ్మ, రమాదేవి, తదితరులు పాల్గొని మాట్లాడారు. 25 రోజులుగా అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లు నిరవధిక సమ్మెచేస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం ఏ మాత్రం కనికరం లేకుండా వ్యవహరి స్తుందన్నారు.అంతేకాకుండా బెదిరింపులకు పాల్పడటం దారుణమన్నారు. ఇటువంటి బెదిరింపులకు అంగన్ వాడీ వర్కర్లు బెదిరిపోరని సమస్యలు పరిష్కరించేంత వరకు ఈ సమ్మె కొనసాగుతుందని హెచ్చరికలు చేశారు.

## ప్రైవేట్ కార్మికులను అడ్డుకుంటే అక్రమ అరెస్టులేమిటి



**కావలి, జనవరి 5 ప్రభాతవార్త** మున్సిపల్ కార్మికులు సమస్యల పరిష్కారం కోసం నిరవధిక సమ్మె చేస్తుంటే ప్రైవేట్ కార్మికుల చేత పనులు చేయిస్తుంటే అడ్డుకున్నందుకు అక్రమ అరెస్టులు చేయడం దుర్మార్గమని మున్సిపల్ కార్మిక నేతలు తెలిపారు. కావలి మున్సిపల్ కార్యాలయం వద్ద చేపట్టిన నిరవధిక సమ్మె శుక్రవారం నాటికి 11వ రోజుకు చేరింది. ఈ శిబిరంలో సిఐటియు పట్టణ కార్యదర్శి వై.కృష్ణమోహన్, కార్మిక సంఘం నాయకులు తురక శీనయ్య, బిడదల మహేష్, క్రాంతి, బాబు, రమేష్, షాన్‌వాజ్, మహిళా నేతలు చిన్నమ్మ, రాజేశ్వరి, అనిత తదితరులు మాట్లాడారు. ప్రతిపక్షంలో వున్నప్పుడు వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అధికారంలోకి వస్తే మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేస్తామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. అయితే అధికారం చేపట్టి నాలుగున్నరేళ్లు అయినా సియం ఇచ్చిన హామీని నేటికీ నెరవేర్చలేదన్నారు. సమస్యలను పరిష్కరించకపోగా సమ్మెను నీరుగార్చే కార్యక్రమాలు చేపట్టడం అన్యాయమన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్ కార్మికుల సమస్యల్ని వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

## ఎస్సీ సామాజికవర్గ మహా సభకు తరలివెళ్లిన నేతలు



**కావలి, జనవరి 5 ప్రభాతవార్త** విజయవాడలో జరుగుతున్న భారతీయ జనతా పార్టీ ఎస్సీ సామాజిక వర్గ మహాసభకు కావలి నియోజకవర్గం నుంచి శుక్రవారం నేతలు తరలివెళ్లారు. కావలి నమస్కార్ హోటల్ వద్ద నుంచి వాహనాలకు జెండా ఊపి పంపారు. ఈ కార్యక్రమంలో బిజెపి కావలి నియోజకవర్గ కన్వీనర్ సి.వి.సి.సత్యం, బిజెపి పట్టణ అధ్యక్షులు కుట్టుబోయిన బ్రహ్మానందంలు మాట్లాడారు. బిజెపి ఎస్సీ మోర్చ ఆధ్వర్యంలో విజయవాడలో ఎస్సీ సామాజిక వర్గ మహాసభ జరుగుతుందన్నారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరి ముఖ్యఅతిధిగా పాల్గొంటున్నారన్నారు. కావలి నియోజకవర్గం నుంచి వందలాది మంది ఈ మహాసభకు తరలివెళ్లారన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి కావలి రూరల్ మండల అధ్యక్షుడు మామిడి వెంకటేశ్వర్లు, కిసాన్ మోర్చ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కంచర్ల మురళినాయుడు, ఎస్సీ మోర్చ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పరుసు వెంకటేశ్వర్లు, బిజెపి రాష్ట్ర నేత వింతా రంగారెడ్డి, లీగల్ సెల్ జిల్లా కోకన్వీనర్ టి.రమణారెడ్డి, మహిళా మోర్చ జిల్లా కార్యదర్శి కామాక్షి, పట్టణ అధ్యక్షురాలు కామినేని ఉదయలక్ష్మి, ప్రధాన కార్యదర్శి మందా కిరణ్, మధు, ఎస్సీ మోర్చ నాయకులు పాల్గొన్నారు.

## అల్లూరులో వైఎస్ఆర్ పెన్షన్ కానుక



**అల్లూరు, జనవరి 5 ప్రభాతవార్త** అల్లూరు ఎంపిడివో కార్యాలయం నందు వైఎస్ఆర్ పెన్షన్ కానుక కార్యక్రమంలో శుక్రవారం కావలి శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి చేతుల మీదుగా వృద్ధులు, వికలాంగులు, వితంతువులకు నూతన పెన్షన్లు అందజేశారు. ఈ సందర్బంగా ప్రతాప్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ జగనన్న ఇచ్చిన మాట ప్రకారం వైఎస్ఆర్ పెన్షన్ కానుకను ఈ నెల నుండి 3 వేల రూపాయలు అందజేయడం జరిగిందన్నారు. పెన్షన్ పెంపు ఉత్సవాలలో భాగంగా అల్లూరు మండలంలో 150 మంది వృద్ధులు, వికలాంగులు, వితంతువులు, డప్పు కళాకారులకు నూతన పెన్షన్లు ఇవ్వడం జరిగిందన్నారు. అల్లూరు మండలంలో సుమారు 7 వేల 500 మందికి వైఎస్ఆర్ పెన్షన్ కానుక అందజేస్తున్నామన్నారు. జగనన్న ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం నవరత్న పథకాలను ప్రజలకు ఇబ్బందులు కలగకుండా నేరుగా వారివారి ఖాతాల్లోకి జమ చేయడంలో వాలంటీర్ల వ్యవస్థ ప్రజలకు చేదోడు, వాదోడుగా పనిచేస్తుందన్నారు. రాబోయే రోజుల్లో తెలుగుదేశం పార్టీకి ఓట్లు వేస్తే జగనన్న అందజేస్తున్న పథకాలను ప్రజలకు అందజేయకుండా రద్దు చేస్తారన్నారు. మాట తప్పని జగనన్న కావాలో, కల్లబొల్లి చెప్పే పచ్చ చొక్కా వేసుకున్న తెలుగు తమ్ముళ్ల కావాలో ఆలోచించుకోవాలన్నారు. రాబోయే ఎన్నికలలో జగనన్నను ముఖ్యమంత్రిగా, నన్ను ఎమ్మెల్యేగా ఆశీర్వదించాలని ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ ఫణికుమార్, ఎంపిడివో శ్రీదేవి, ఎంపిపి దర్శిగుంట శశిరేఖ, ఆప్కాబ్ చైర్మన్ కొండూరు అనిల్‌బాబు, జిల్లా వైసిపి ఎగ్జిక్యూటివ్ మెంబర్ నీలం సాయికుమార్, ఊటు శ్రీకాంత్‌రెడ్డి, బీద రమేష్‌యాదవ్, బత్తుల భక్తవత్సలరెడ్డి, మల్లికార్జున, పెనుమల్లి ప్రతాప్‌రెడ్డి, చెంతాటి కరుణాకర్, అధికారులు, వైసిపి నాయకులు, పెన్షన్‌దారులు పాల్గొన్నారు.

## సంక్రాంతి కి ముస్తాబు అవుతున్న పల్లెలు

**మనుబోలు, జనవరి 5, ప్రభాతవార్త :** మండలంలోని వివిధ గ్రామాల్లో భోగి, సంక్రాంతి పండుగలను జరుపుకునేందుకు పలు కుటుంబాల వారు సిద్ధపడుతున్నారు. ఏటా జనవరి నెలలో భోగి, సంక్రాంతి అతి ముఖ్యమైన పండుగలు తెలిసిన విషయమే, ఈ ప్రయత్నంలో మహిళలు పిండి వంటలు తయారిలో బిజి అయ్యారు. ఈ సారి మిచౌంగ్ తుఫాన్ వల్ల రైతుల రబీ సేద్యానికి కొంత ఇబ్బంది పెట్టింది. అయ్యనప్పటికి పండుగలను ఘనంగా జరుపుకునేందుకు గ్రామాల్లో హడావుడి కనిపిస్తుంది. నిత్యవసర ధరలు ఎక్కువ అయినప్పటికి రాజీ పడకుండా పండుగను జరుపుకోవాలనీ నిశ్చయించుకున్నారు. గ్రామల్లో అరిసెలు, లడ్డులు, మురుకులు వివిధ పిండి వంటలు చేయడం సంక్రాంతి పండుగలో ముఖ్య భూమిక ..ఈ ప్రయత్నంలో గ్రామల్లోని ప్రజలు పట్నాలకు వెళ్ళి షాపింగ్ చేసుకుంటున్నారు.



## రైతుల సంక్షేమమే లక్ష్యం - ఎమ్మెల్యే

**ఆత్మకూరు ,జనవరి5, ప్రభాతవార్త :** మండలంలోని బట్టేపాడు , అప్పారావుపాళెం పంచాయతీల పరిధిలో సుమారు వెయ్యి ఎకరాలకు సాగునీరు అందించే ఏటి కాలువ పూడికతీత పనుల కోసం ఆయా గ్రామాల ప్రజా ప్రతినిధులు , నాయకులు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్ళారు. స్పందించిన ఆయన ఏటికాలువ పూడికతీత పనులను తన సొంత నిధులతో చేయించి ఆపనులకోసం వెచ్చించిన 1.25లక్షల నగదు చెక్కును శుక్రవారం ఆత్మకూరు జరిగిన వైఎస్ఆర్ పించన్ల పెంపు కార్యక్రమంలో అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆత్మకూరు నియోజకవర్గంలో రైతుల సమస్యలను పరిష్కరించేందుకు తమవంతుగా కృషి చేస్తున్నామని సుమారు 400మంది రైతులకు సంబంధించిన వెయ్యి ఎకరాల పొలాలకు సాగునీటిని అందించే ఏటి కావుల పూడికతీత విషయం తమ దృష్టికి రావడంతో సొంత నిధులతో పూర్తిచేయించానన్నారు. ఈకార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న నృత్యదర్శకులు జానీమాస్టర్

**నెల్లూరు, జనవరి5 ప్రభాతవార్త-విద్య** రోడ్డు ప్రమాదంలో తలకి తీవ్ర రక్తగాయాలైన అచేతన స్థితిలో సాయం కోసం ఎదురు చూస్తున్న తూర్పురాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డిని జాతీయస్థాయిలో గుర్తింపును తెచ్చుకున్న ప్రముఖసినీ నృత్య దర్శకులు జానీ మాస్టర్, జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్‌లు కాపాడి హాస్పిటల్‌లో చేర్పించి మానవతాన్ని చాటుకున్నారు. వివరాల్లోకి వెలితే గురువారం అర్ధరాత్రి విజయవాడనుండి నెల్లూరు వస్తున్న ఎమ్మెల్సీ పర్వతరెడ్డి కారు జిల్లాలోని కొవడలూరు మండలం రాచర్లపాడు వద్దకు రాగానే ముందు వున్న కంటైనర్‌ను ఢీకొని ఫల్టీలు కొట్టింది. ఈ ఘటనలో ఎమ్మెల్సీ వ్యక్తిగత సహాయకులు వెంకటేశ్వర్లు అక్కడిక్కడే మృతి చెందగా, ఆయన గన్‌మెన్, డ్రైవర్‌కి తీవ్ర గాయాలు అయ్యాయి. అయితే అదే క్రమంలో విజయవాడనుండి నెల్లూరు కు వస్తున్న జానీ మాస్టర్, కిషోర్‌ల వాహనం ప్రమాదాన్ని గమనించి కారును పరిశీలించారు. కారు అద్దాలను పగులగొట్టి ఎమ్మెల్సీ చంద్రశేఖర్‌రెడ్డిని బయటకు తీశారు. వెంటనే రక్తస్రావాన్ని ఆపేందుకు తక్షణ వైద్యాన్ని వారే చేసి అక్కడినుండి హుటాహుటిన నుండి వారి సొంత వాహనంలో నగరంలోని స్థానిక అపోలో హాస్పిటల్‌కు తీసుకువెల్లి వైద్య సాయం అందేవరకు హాస్పిటల్ ప్రాంగనంలో నే వేచి ఉన్నారు. అలాగే ఎమ్మెల్సీ కుటుంబ సభ్యులకు సమాచారం అందించి వారిని అప్రమత్తం చేశారు. డాక్టర్లు ఆయనకు ఎటువంటి ప్రాణహాని లేదని తేల్చడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. కాగా జాతీయస్థాయిలో గుర్తింపు ఉండి కూడా సామాన్యులా ఇలా ప్రమాదంలో ఉన్నవ్యక్తికి సాయం చేయటం పట్ల జానీ మాస్టర్, కిషోర్‌లను పలువురు ప్రశంశిస్తున్నారు.



## టాలెంట్ టెస్ట్ బ్రోచర్‌ని ఆవిష్కరించిన ఎమ్మెల్సీ రామచంద్రారెడ్డి



**నెల్లూరు, జనవరి5 ప్రభాతవార్త-విద్య** అపుస్మా ఆధ్వర్యంలో ప్రతి ఏటా పదవతరగతి విద్యార్ధులకు మనోహర్‌రెడ్డి మెమోరియల్ పేరుతో నిర్వహించే టాలెంట్‌సెర్చ్ పరీక్షలకు సంభందించిన బ్రోచర్‌ను పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ రామచంద్రారెడ్డి శుక్రవారం ఆవిష్కరించారు. నగరంలోని స్థానిక నెహ్రూ నికేతన్ పాఠశాలలో నిర్వహించిన ఈ ప్రారంబోత్సవ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు.

విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను ఇటువంటి పరీక్షల నిర్వహణ ద్వారా వెలికి తీయవచ్చున్నారు. అపుస్మా ఆధ్వర్యంలో గత ఏడు సంవత్సరాలుగా ఈ పరీక్షలు నిర్వహించం అభినందనీయమని, ఈ ఏడాది కూడా పరీక్షలను విజవంతంగా నిర్వహించాలని కోరారు. అనంతరం అపుస్మా జిల్లా అధ్యక్షులు నేలనూతన శ్రీధర్ మాట్లాడుతు ఈ పరీక్షల్లో జిల్లాలోని సుమారు 146 అపుస్మా పాఠశాలల్లోని 5400మంది 10వ తరగతి చదివే విద్యార్థులు పాల్గొననున్నారన్నారు. ప్రతి ఏటా మాదిరిగానే ఈ ఏడాదికూడాఈ పరీక్షలను నిర్వహించనున్నామని తెలిపారు. అందరూ పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయ్యాలన్నారు. ఈ సమావేశంలో అపుస్మా వర్కింగ్ ప్రెసిడెంట్ రమణారెడ్డి, రాష్ట్ర సీనియర్ వైస్ ప్రెసిడెంట్ సుబ్బారెడ్డి, రాష్ట్ర ఉపాధ్యాక్షులు రమణారెడ్డి, సలహాదారుడు శౌరెడ్డి,, రాష్ట్ర సహాయ కార్యదర్శి దర్శి భాస్కర్‌రెడ్డి , జిల్లా కార్యదర్శి వెంకటరామయ్య, జిల్లా కోశాధికారి కృష్ణారావు, ఉపాధ్యక్షులు రామ్మోహనరావు, దర్శి హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## విశ్వసనీయతకు మారుపేరు జగన్‌మోహన్‌రెడ్డి

### ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి



**బుచ్చి జనవరి 5 ప్రభాతవార్త** ఇచ్చిన మాట నిలబెట్టుకోవడంలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి విశ్వసనీయతకు, మానవాత్వవానికి మారుపేరు అని కోవూరు శాసనసభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి ప్రశంసించారు. బుచ్చిరెడ్డిపాళెం డిఎల్ఎన్ఆర్ హైస్కూల్‌లో విద్యార్థులకు ట్యాబ్‌లు, నూతన పెన్షన్లు పంపిణి చేసిన సందర్బంగా ఆయన మాట్లాడుతు 83 వేల 562 కోట్లు ఇవ్వడం జరిగింది బుచ్చి మండలంలో 105 పెన్షన్లు మంజూరు చేయడం జరిగిందని చెప్పారు. వృద్దులు, వికలాంగులు, బంటరి మహిళలకు ,బుచ్చి టౌన్ 76 కొత్త పెన్షన్లు ,బుచ్చి టౌన్ రూరల్ కలిపి 10603 పెన్షన్లు ఇస్తున్నట్లు తెలిపారు. కుల మతాలకు, రాజకీయాలకు అతీతంగా అవినీతికి ఆస్కారం లేకుండా సంక్షేమపథకాలు మంజూరు చేయడం జరిగిందని చెప్పారు. భారతదేశంలో ఏ రాష్ట్రంలో 3 వేలు పెన్షన్ ఎక్కడ ఇవ్వడం లేదని ప్రశంసించారు. దేశంలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా అబివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అభివృద్ధి చేశారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి నాడు, నేడు ద్వారా ప్రభుత్వ పాఠశాలలన్ని అభివృద్ధి చేసిన ఘనత ఆయనకే దక్కిందని అన్నారు. మన మండలంలో 8 వతరగతి విద్యార్థులకు 750 ట్యాబ్‌లు ఇవ్వడం జరిగిందని అన్నా రు. కొంత మంది కావాలని పిల్లలకు ఇచ్చే ల్యాబ్ ట్యాబ్‌లు పై లేనిపోని ఆరోపణలు చేశారని ఆయన విమర్శించారు. పేద పిల్లలు ఇంగ్లీషు మీడియం చదవకూడాదా అని ఆయన ప్రశ్నించారు. జగన్‌మోహన్‌రెడ్డి పేదరికాన్ని నిర్మూలించాలన్నదే ఆయన ద్యేయం అని చెప్పారు. 32 పథకాలు ప్రవేశపెట్టి ప్రతి సంక్షేమపథకాన్ని అమలు చేశారని ఆయన ప్రశంసించారు. కొంతమంది ప్రతిపక్షలా వారు రకరకాల వేషాలు వేసుకొని వస్తున్నారని వారిని నమ్మవద్దని అన్నారు. ప్రతి కుటుంబంలో గడిచిన 4 సంవత్సరాల గురించి జగన్‌మోహన్‌రెడ్డి చేసింది ఒక్కసారి చర్చించాలని అన్నారు. కరోనా సమయంలో వైసిపి నాయకులు, వాలింటరీలు, సచివాలయ సిబ్బంది ప్రాణాలకు తెగించి ప్రజల ప్రాణాలు కాపాడేందుకు కృషి చేశారని అన్నారు. ఎంతమంది వచ్చినా జగన్‌మోహన్‌రెడ్డిని ఎవ్వరు ఏమి చేయలేరని చెప్పారు. జగన్‌మోహన్‌రెడ్డికి ప్రజల ఆశీర్వాదం, దేవుడు ఆశీర్వాదం ఉందని ఆయన రానున్న ఎన్నికలలో విజయం సాధించడం తధ్యమని అన్నారు. ఈకార్యక్రమంలో భాగంగా కొత్త పెన్షన్లు పంపిణి చేశారు. బుచ్చిరెడ్డిపాళెం రూపురేఖలు మారుస్తానని చెప్పాను ఆదిశగా బుచ్చిని మున్సిపాల్టీ చేయడం జరిగిందని, సెంట్రల్ లైటింగ్ వేయడం జరిగిందని, రోడ్ల నిర్మాణాలు, సైడు డ్రైన్ నిర్మాణాలు లక్షలాదిరూపాయాలు వెచ్చించి చేయడం జరిగిందని చెప్పారు. రానున్నఎన్నికలలో జగన్‌మోహన్‌రెడ్డిని, ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని, కోవూరునియోజకవర్గం నుండి నన్ను గెలిపించాలని ప్రసన్నకుమార్‌రెడ్డి ప్రజల్ని కోరారు ఈకార్యక్రమంలో కోవూరు నియోజవకర్గం యువత అధ్యక్షులు నల్లపరెడ్డి రజిత్‌కుమార్‌రెడ్డి, తహసిల్దారు సుధీర్, ఎంపిడిఒ నరసింహారావు, పెన్నాడెల్టా ప్రాజక్టు మాజీ చైర్మన్ యర్రంరెడ్డి గోవర్ధన్‌రెడ్డి, జొన్నవాడ దేవస్థానం చైర్మన్ పుట్టా సుబ్రమణ్యంనాయుడు ,చైర్పర్సన్ మోర్ల సుప్రజ, టౌన్ అద్యక్షులు టంగుటూరు మల్లికార్జునరెడ్డి, రూరల్ అద్యక్షులు చెర్లో సతీష్‌రెడ్డి , కమీషనర్ చంద్రశేఖర్‌రెడ్డి సచివాలయాల కన్వీనర్ మోర్ల మురళీ, కౌన్సిలర్లు బెళ్ళం మల్లారెడ్డి, కోటంరెడ్డి లలితారెడ్డి, షేక్ షాహుల్ , షేక్ .షకిలా బేగం, యానాదిరెడ్డి, రాచూరుసత్యనారాయణ, నాగరాజు, సత్యనారాయణ, యరపల్లి శివకుమార్‌రెడ్డి, చీర్ల ప్రసాద్‌యాదవ్, కంఠా అనంతమ్మ, నాయకులు కోడూరు మధుసూదన్‌రెడ్డి, గుంటూరు వెంకటేశ్వర్లు, జొన్నవాడ దేవస్థానం ట్రస్టు బోర్డు మెంబర్ గుంటూరు కామేశ్వరీ, పత్రిబాబు, రేబాల నాయకులు లఘంతోటి మస్తానయ్య, సర్పంచ్ లఘంతోటి బాగ్యలక్ష్మీ, పెనుబల్లి సర్పంచ్ ఓడా పెంచలయ్య, కోవూరు మార్కెటింగ్ డైరక్టర్ జొన్నవాడ ప్రసాద్ , పలువురు వైకాపానాయకులు అధికారులు వాలింటరీలు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## రైతు భరోసా కేంద్రాల వల్ల రైతులకు ఎంతో మేలు



**చేజర్ల జనవరి 5 ప్రభాతవార్త** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు ఎంతో మేలు జరుగుతుందని ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి తెలియజేశారు. ఈ సందర్బంగా శుక్రవారం ఆయన చేజర్లలలో 21.80 లక్షలతో నేర్మించిన రైతు భరోసా కేంద్రాన్ని ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులతో కలిసి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతు రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు ఎరువులు, విత్తనాలను సకాలంలో అందిస్తున్నామని తెలిపారు. దేశంలో ఎక్కడ లేని విధంగా సచివాలయాలు, రైతులు భరోసా కేంద్రాలు, ఆరోగ్య ఉపకేంద్రాలు మన రాష్ట్రంలో ఉన్నాయని సూచించారు. రైతు భరోసా కేంద్రాలను రైతులందరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అలాగే చేజర్లలలో జలజీవన్ పథకం ద్వారా 88.60 లక్షల వ్యయంతోప్రతి ఇంటికి త్రాగునీరు అందించేందుకు కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. అనంతరం వైఎస్ఆర్ పెన్షన్ కానుక ద్వారా పెంచినటువంటి పెన్షన్ దారులకు పెన్షన్ పంపిణి చేశారు. ఈకార్యక్రమంలో ఎంపిపి తూమాటి విజయ్ బాస్కర్‌రెడ్డి, జడ్పిటిసి సభ్యులు పీర్ల పార్ధసారది, వైసిపినాయకులు సొసైటీ అద్యక్షులు బూదళ్ళ వీరరాఘవరెడ్డి, మాజీ ఎంపిపి అన్నలూరు శ్రీనివాసులునాయుడు, కొమ్మి సిద్దుల నాయుడు, షేక్ సిరాజుద్దీన్, పూనూరు గంగాదర్‌రెడ్డి, మండల అధికారులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పేదరిక నిర్మూలనే జగనన్న లక్ష్యం



**ఆత్మకూరు, జనవరి5, ప్రభాతవార్త :** ఆత్మకూరులోని ఎంపిడిఒ కార్యాలయంలో శుక్రవారం ఆత్మకూరు రూరల్, మున్సిపల్ పరిధిలో వైఎస్ఆర్ పించను కానుక పెంపు ఉత్సవంలో ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఎమ్మెల్యేకు స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు ఘనస్వాగతం పలికారు. ఈసందర్భంగా పలువురు పించను లబ్ధిదారులకు అధికారులు, నాయకులు , ప్రజా ప్రతినిధులతో కలసి ఎమ్మెల్యే మేకపాటి పించను కానుకను అందజేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జగనన్న నాలుగున్నర సంవత్సరాల పాలనలో ప్రతి సామాజిక వర్గానికి ఆర్థికంగా అభివృద్ధి చేశారని, సంక్షేమ పథకాల ద్వారా వారిని ప్రోత్సహించారన్నారు. 60సంవత్సరాలు దాటిన వృద్ధులకోసం పించను నగదును ప్రతి సంవత్సరం 250రూపాయలు పెంచుతూ ఈసంవత్సరం 3వేలు అందజేస్తూ వారికి ఆర్థిక భరోసా కల్పిస్తున్నారన్నారు. అవ్వాతాతలు ఇబ్బందులు పడకుండా ప్రతినెల 1వ తేదీ ఇంటికి వచ్చి పించను అందజేసే వాలంటీర్ వ్యవస్థను ముఖ్యమంత్రి తీసుకువచ్చారని దీంతో ఎలాంటి ఇబ్బంది లేకుండా పించనన్లు వారికి అందుతున్నాయని ,నాలుగున్నర సంవత్సరాల పాటు ఇది గమనించిన ప్రతిపక్షపార్టీలు వారిపై అనవసర ఆరోపణలు చేశారని, ప్రజలంతా వాలంటీర్ వ్యవస్థకే మద్ధతు గా నిలిచారన్నారు. టిడిపి , జనసేన పార్టీలు పదే పద్దే వాలంటీర్లపై ఆరోపణలు చేస్తూ పదిసార్లు చెబితే అబద్ధం నిజమవుతుందని భావించారని నిస్వార్ధంగా సేవచేస్తున్న వాలంటీర్లపై ఇలా ఆరోపణలు చేసి ఆ వ్యవస్థను రద్దుచేసి మళ్ళీ పించను కానుక తమ రాజకీయ అవసరాలకు వినియోగించాలని చూస్తున్నారని అలాంటి వారికి మళ్ళీ అవకాశం ఇస్తే అవ్వాతాతలు ఇబ్బందులు పడాల్సి వస్తుందన్నారు. జగన్న ప్రవేశపెట్టిన సచివాలయ వ్యవస్థ ద్వారా గ్రామ స్వపరిపాలన సాధ్యమైందని, దాని ద్వారా జిల్లా, మండల కేంద్రాలకు వెళ్ళాల్సిన అవసరం లేకుండా ప్రజలకు ప్రభుత్వ సేవలు అందుతున్నాయని, రిజిస్ట్రేషన్ సేవలు కూడా అందుబాటులోకి వస్తాయ న్నారు. జగన్న ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు అందుకున్న ప్రతి ఒక్కరూ తమ గ్రామంలోని వారికి వివరించాలన్నారు. మళ్ళీ ముఖ్యమంత్రిగా వైఎస్‌జగన్మోహన్‌రెడ్డిని గెలిపించుకునేలా అందరం సమిష్టిగా కృషి చేద్దామని ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో ఆత్మకూరు ఆర్‌డిఒ మధులత, మున్సిపల్ చైర్‌పర్సన్ గోపవరం వెంకటరమణమ్మ, మండలాధ్యక్షుడు కేతా వేణుగోపాల్‌రెడ్డి, జెసిఎస్ కన్వీనర్ డాక్టర్ సి.హెచ్.ఆదిశేషయ్య, పట్టణ అధ్యక్షుడు అల్లారెడ్డి ఆనంద్‌రెడ్డి, మున్సిపల్ వైస్‌చైర్మెన్ షేక్ సర్దార్ , వైసిపి నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక రవాణాపై పోలీసుల మెరుపు దాడులు





**కోవూరు, జనవరి 5 ప్రభాతవార్త :** కోవూరు మండలం జమ్మిపాలెం రీచ్ నుంచి నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న వారిపై ఎట్టకేలకు పోలీసులు మెరుపు దాడులు నిర్వహించారు. శుక్రవారం తెల్లవారు జామున ట్రైనీ డీఎస్పీ హేమలత, పోలీస్ బృందం జమ్మిపాలెం రీచ్‌లో ఆకస్మికంగా దాడులు చేపట్టారు. ఈ సందర్భంగా ఇసుక లోడింగ్ చేసి ఉన్న మూడు టిప్పర్లు, నాలుగు ట్రాక్టర్లు, ఒక హిటాచీని పోలీసులు స్వాధీనం చేసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. దీంతో పలు ప్రాంతాల్లో అక్రమ రవాణా చేస్తున్న వారి గుండెల్లో రైళ్ల పరిగెత్తుస్తున్నాయి.

## పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించిన ఎమ్మెల్యే



**బుచ్చి జనవరి 5 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం నగర పంచాయితీలో కోవూరు శాసనసభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. 4 వవార్డులో ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి మంజూరు చేసిన ఎంపిల్యాడ్స్ పది లక్షలతో నేర్మించిన సిమెంట్ రోడ్డును శుక్రవారం ఆయన ప్రారంభించారు. అనంతరం 13 వ వార్డులో గాంధీనగర్‌లో పార్కుకాంపౌండ్ వాల్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. జిజిఎం నిధులు 8 లక్షలతో నేర్మించిన సిసిరోడ్డును ప్రారంభించారు. 17 వవార్డు పాత కాశీపాలెంలో అరకు ఎంపి జి.మాదవి కేటాయించిన ఎంపిలాడ్స్ నిధులు 5 లక్షలతో నిర్మించిన సిసిరోడ్డును ప్రారంభించారు. పదోవార్డులో వీపిఆర్ ఎంపిలాడ్స్ నిధులు 5 లక్షలతో సిసిరోడ్డు జిజిఎం నిధులు 10 లక్షలతో నేర్మించిన సిసి రోడ్డును ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతు అభివృద్ధి సంక్షేమపథకాలను ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అద్భుతంగా చేస్తున్నారని ఆయన ప్రశంసించారు. 2024లో జరిగే ఎన్నికలలో ప్రజలు ఆలోచించి ఓటు వేసి జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిని చేయాలని ఆయన కోరారు. ఈకార్యక్రమంలోఆడుదాం ఆంధ్రా యువకులకు యూనిఫాంలు పంపిణి చేశారు. సచివాలయం సిబ్బంది క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. పొదుపు మహిళల రుణాల చెక్కులు అందజేశారు. ఈకార్యక్రమంలో కోవూరు నియోజకవర్గం యువత అధ్యక్షులు నల్లపరెడ్డి రజిత్‌కుమార్‌రెడ్డి, తహసిల్దారు సుధీర్, ఎంపిడిఒ నరసింహారావు, పెన్నాడెల్టా ప్రాజక్టు మాజీ చైర్మన్ యర్రంరెడ్డి గోవర్ధన్‌రెడ్డి, జొన్నవాడ దేవస్థానం చైర్మన్ పుట్టా సుబ్రమణ్యంనాయుడు ,చైర్‌పర్సన్ మోర్ల సుప్రజ, కౌన్సిలర్ పుట్టా లక్ష్మీకాంతమ్మ, ఎపిఎం లలితారెడ్డి , టౌన్ అద్యక్షులు టంగుటూరు మల్లికార్జునరెడ్డి, రూరల్ అద్యక్షులు చెర్లో సతీష్‌రెడ్డి , కమీషనర్ చంద్రశేఖర్‌రెడ్డి సచివాలయాల కన్వీనర్ మోర్ల మురళీ, కౌన్సిలర్లు బెళ్ళం మల్లారెడ్డి, కోటంరెడ్డి లలితారెడ్డి, షేక్ షాహుల్ , షేక్ .షకిలా బేగం, యానాదిరెడ్డి, రాచూరుసత్యనారాయణ, నాగరాజు, సత్యనారాయణ, యరపల్లి శివకుమార్‌రెడ్డి, చీర్ల ప్రసాద్‌యాదవ్, కంఠా అనంతమ్మ, నాయకులు కోడూరు మధుసూదన్‌రెడ్డి, గుంటూరు వెంకటేశ్వర్లు, జొన్నవాడ దేవస్థానం ట్రస్టు బోర్డు మెంబర్ గుంటూరు కామేశ్వరీ, పత్రిబాబు, రేబాల నాయకులు లఘంతోటి మస్తానయ్య, సర్పంచ్ లఘంతోటి బాగ్యలక్ష్మీ, పెనుబల్లి సర్పంచ్ ఓడా పెంచలయ్య, కోవూరు మార్కెటింగ్ డైరక్టర్ జొన్నవాడ ప్రసాద్ , పలువురు వైకాపానాయకులు అధికారులు వాలింటరీలు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## బేటి పడావో బేటి బచావో శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించిన మెప్మా పీడి రవీంద్ర

**నెల్లూరు అర్బన్, జనవరి5, ప్రభాతవార్త** భేటి బచావో బేటి పడావో కార్యక్రమంపై ఒక్కరోజు పాటు శిక్షణా కార్యక్రమాన్ని శుక్రవారం పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ డి.రవీంద్ర ప్రారంభించారు. డిఆర్డిఏ కాన్ఫరెన్స్ హాల్ నందు 100అర్పీలతో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మహిళా శిశుసంక్షేమశాఖలో సమగ్ర బాలల సంరక్షణ పథకం ద్వారా బేటి బచావో బేటి పడావోలో భాగంగా శుక్రవారం ఒక్కరోజు జిల్లాస్థాయి ట్రైనింగ్‌ను ఇవ్వడం జరిగిందని బాలల సంరక్షణ అధికారి బి.సురేష్‌తెలిపారు. ఈ శిక్షణ నెల్లూరు పట్టణ సమాఖ్య, మెప్మా సిబ్బందికి శిక్షణా కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమాన్ని విశిష్ట అధితిగా మెప్మా ప్రాజెక్టు డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర హాజరై శిక్షణా కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమానికి రిసోర్స్ పర్సన్‌గా విద్యాసాగర్ నుండి రామ్‌కుమార్, ఆరోగ్యశాఖ నుండి నరసింహారావు, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్‌పర్సన్ టి.మాధవి, జువెనైల్ జస్టిస్ బోర్డు సభ్యులు వి.చిన్నయ్య, వన్‌స్టాప్ సెంటర్ నుండి షహనాజ్, సిజెడబ్ల్యూఎస్ డైరెక్టర్ శ్రీనివాసరావు, సమత, పావని, పిసిపిఎన్టిడి చట్టము, బాలల విద్యాహక్కు, తదితర చట్టాల గురించి వివరించారు. పట్టణ సామాఖ్యలో ఆర్పిలుఅందరికీ ఒక రోజు శిక్షణ కార్యక్రమాన్ని వందమందికి నిర్వహించడం జరిగింది.



## ప్రభుత్వ బెదిరింపులకు భయపడే ప్రసక్తే లేదు



**నెల్లూరు టౌన్, జనవరి5, ప్రభాతవార్త** న్యాయబద్ధమైన తమ హక్కులను సాధన కోసం అంగన్వాడీలు గత 25రోజులుగా చెస్తున్న సమ్మెను ఎలాగైనా విరమించేందుకు ప్రభుత్వం వివిధ రూపాల్లో బెదింపులకు పాల్పడుతోందని ఎట్టి పరిస్థితుల్లో భయపడేది లేదని తమ హక్కులు సాధించుకునే వరకు నిరవధిక సమ్మె యధాతథంగా సాగుతుందని సిఐటియు నెల్లూరు గ్రామీణ అధ్యక్షులు కొండాప్రసాద్ పేర్కొన్నారు. శుక్రవారం అంగన్వాడీలు యధావిధిగా తమ సమ్మెను జిల్లా కేంద్రమైన నెల్లూరులోని ఐసిడిఎస్ పిడి కార్యాలయ ప్రాంగణంలో కొనసాగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నోటీసులతో బెదిరించేందుకు పాల్పడుతోందని అంగన్వాడీ కార్యకర్తలు ఎవరు కూడా సమ్మె నోటీసు తీసుకోకపోవడంతో ఆయా సెంటర్ల వద్ద అతికించడం జరిగిందన్నారు. శనివారం కందుకూరు ఆదివారం ఆత్మకూరు, సోమవారం నెల్లూరు కలెక్టరే ట్ వద్ద 24గంటపాటు నిరసన తెలపడం జరుగుతుందని అందువల్ల ప్రతి ఒక్క కార్యకర్త దుప్పట్లు, దిండ్లు వెంట తెచ్చుకోవాలని సూచించారు. న్యాయబద్ధమైన 11డిమాండ్లు సాధన కోసం ఎన్నిరోజులైన పోరాటం చేసినందుకు అంగన్వాడీ సిద్ధంగా ఉన్నారని ఆయన స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో తమకు వేతనాలు పెంచమని డిమాండ్ చేస్తున్నామని ఈ డిమాండ్‌తో పాటు 11డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరిస్తేనే తాము విధుల్లోకి వెళ్తామని లేకపోతే సమ్మెను మరింతగా ఉదృతం చేస్తామని హెచ్చరించారు.

## నేడు గ్రూప్-2 కోచింగ్ గెస్ట్ మురళి మోహన్ రాక

**నెల్లూరు టౌన్, జనవరి5, ప్రభాతవార్త** బీసీ సంక్షేమశాఖ ఆధ్వర్యంలో నెల్లూరు నగరంలోని ఆర్టీసి బస్టాండ్ వెనుక వైపు ఉన్న పాతమీసేవా కేంద్రంలో ఏర్పాటు చేసిన బిసి స్టడిసరికల్ డిసెంబర్ నెల 27వ నుంచి గ్రూప్-2 కోచింగ్ ప్రారంభమైదని అన్నారు ఇందులో భాగంగా శనివారం ఒక్కరోజు ప్రత్యేక శిక్షణ ఇచ్చేందుకు 2002 గ్రూప్-1బ్యాచ్‌కు చెందిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఫైర్ సర్వీసెస్ డిప్టామెంట్ డైరెక్టర్ డి.మురళీమోహన్ హాజరవుతున్నారని బీసీ సంక్షేమ శాఖ జిల్లా అధికారి వై.వెంకటయ్య తెలిపారు. శుక్రవారం రాత్రి ఆయన మాట్లాడుతూ గ్రూప్-2లో అభ్యర్ధులకు ప్రత్యేక నైపుణ్యముతో కూడిన శిక్షణ ఇచ్చేందుకు వివిధ విభాగాల నుండి నిపుణులను ఆహ్వానించి శిక్షణ ఇచ్చేందుకు తమవంతు కృషిచేస్తుమని అయన తెలిపారు. ఇందులో భాగంగానే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఫైర్ సర్వీసెస్‌కుచెందిన డైరెక్టర్ మురళిమోహన్‌ను ఆహ్వానించడం జరిగిందన్నారు. అభ్యర్ధులుగా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా వెంకటయ్య కోరారు.

